డైరెక్ట్ మూమెంట్ పైలెట్ ప్రాజెక్టు రద్దు చేయాలి: ఏఐటీయూసీ

విశాలాంధ్ర-కడప రూరల్ : సివిల్ సప్లై కార్పొరేషన్ పరిధిలో మండల స్టాక్ పాయింట్ల యందు లోడింగ్ అన్లోడింగ్ పనులు చేసుకుంటూ గత 36 సంవత్సరాల పైబడి వస్తున్న హమాలీల కడుపులు కొట్టే విధానాలను నేడు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం డైరెక్ట్ మూమెంట్ పైలెట్ ప్రాజెక్టు విధానానికి స్వస్తి పలకాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి, సివిల్ సప్లై హమాలీల వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు ఎల్.నాగసుబ్బారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం స్థానిక కడప కలెక్టర్ కార్యాలయం ముందు సివిల్ సప్లై హమాలీ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్రవ్యాప్త పిలుపు మేరకు నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాగసుబ్బారెడ్డి మాట్లాడుతూ శ్రీకాకుళం, కాకినాడ జిల్లాలో పైలట్ ప్రాజెక్టు క్రింద బఫర్ గోడౌన్ల నుంచి డైరెక్ట్‌గా డీలర్లకు బియ్యం సరఫరా చేసే విధానాన్ని ఇప్పుడు రాష్ట్రమంతా విస్తరించాలనే ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. సామాజిక బాధ్యతలో భాగంగా కార్మికులకు దక్కే పీఎఫ్ పెన్షన్ కూడా భవిష్యత్తులో దూరమయ్యే ప్రమాదం పొంచి ఉందన్నారు. ధర్నా అనంతరం డిఆర్ఓ గంగాధర్ గౌడ్‌కి వినతిపత్రం సమర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రటరీ కెసి.బాదుల్లా, సివిల్ సప్లై హమాలి వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి మురారి, ఉపాధ్యక్షులు వెంకటరమణ, రమేష్ పాల్గొన్నారు.

జగనే మా దరిద్రం అంటే సరిపోతుందికదా..! తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: వైసీపీ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన జగనే మా భవిష్యత్ అను కార్యక్రమానికి బదులుగా జగనే మా దరిద్రం అంటే సరిపోతుందని కాంగ్రెస్‌పార్టీ మీడియా ఇన్‌చార్జి తులసిరెడ్డి ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నాలుగేళ్ల కాలంలో ప్రభుత్వం ఏమి సాధించిందోకానీ చివరకు జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టడం హాస్యాస్పదంగా ఉందన్నారు.46 నెలల జగన్ పాలనలో దంచుడే దంచుడు - బాదుడే బాదుడు కార్యక్రమం అమలు అయిందన్నారు. అన్ని వస్తువుల ధరలు, అన్ని ఛార్జీలు, పన్ను లు పెరిగాయన్నారు. జగన్ పాలనలో అప్పులే అప్పులు, 4 సంవత్సరాల్లో రూ.7.5 లక్షల కోట్లు అప్పులు చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దివాళకోరుకు సజీవ సాక్ష్యంగా జగన్ నిలిచారని విమర్శించారు. అరాచకంలో ఆఫ్ఘనిస్తాన్ ను, అప్పుల్లో శ్రీలంకను దాటిపోయిందన్నారు. జగన్ పాలనలో గన్ కల్చర్, గంజాయి కల్చర్ పెట్రేగి పోయాయన్నారు. లాండ్, శాండ్, వైన్, మైన్, ఎర్రచందనం, బియ్యం మాఫియాలు చెలరేగిపోయాయని ఆరోపించారు. రాజధాని లేని రాష్ట్రంగా తయారు చేసిన అవమానం జగన్‌కు మిలిందన్నారు. వరప్రసాదిని పోలవరం ప్రశ్నార్థక మారడం దేనవి సంకేతమని తులసిరెడ్డి ప్రశ్నించారు. సంజీవిని లాంటి ప్రత్యేక హోదా వూసే లేదని, వరత్నాలు నకిలీ రత్నాలు అయ్యాయన్నారు. మాట తప్పడం జగన్ దిన చర్య అయిందన్నారు. ఇప్పటికైనా మించపోయింది లేదని, జగనే మా దరిద్రం - జగనే మా శని అని పేరు పెట్టడం సమంజసంగా ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు.

'మా భవిష్యత్ నువ్వే జగన్" గోడపత్రాల ఆవిష్కరణ

విశాలాంధ్ర-వేముల: స్థానిక వైసీపీ కార్యాలయంలో గురువారం " మా భవిష్యత్ నువ్వే జగన్" "మా నమ్మకం నువ్వే జగన్" కార్యక్రమం గోడపత్రాలను ఆ పార్టీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాలుష్య నియంత్రణ మండలి రాష్ట్ర డైరెక్టరు మరకా శివకృష్ణారెడ్డి మాట్లాడుతూ సుపరిపాలనలో రాష్ట్ర వ్యాప్తంగా మంచిపేరు సాధించిన ముఖ్యమంత్రి జగన్ మా భవిష్యత్ నువ్వే జగన్, మా నమ్మకం నువ్వే జగన్ అన్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. 2019 ఎన్నికల సందర్భంగా వైసీపీ మేనిఫెస్టోలో రూపొందించిన అన్ని అంశాలు పూర్తిస్థాయిలో నెరవేరడం వల్ల ప్రజలు కూడా సంతోషంగా ఉన్నారన్నా రు. ముఖ్యమంత్రి జగన్ ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ఈ కార్యక్రమం విజయదుందుబి మోగిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కొగటం వెంకట బయపు రెడ్డి, పీపీ చల్లా గంగాదేవ్మి వైసీపీ నాయకుడు చల్లా వెంకట నారాయణ, వర్రా నారాయణరెడ్డి, వేముల మండల జెసిఎస్ కన్వీనర్ వర్ర రవీంద్రా రెడ్డి, సర్పంచ్ లు రంగనాథము, నాగెళ్ళ మహేశ్వర్ రెడ్డి, కో ఆప్షన్ మండి మా పీరా, మాజీ ఎంపీటీసీ మల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యాలను పూర్తిచేయండి: ఓఎస్డీ

విశాలాంధ్ర-పులివెందుల: గృహ నిర్మాణ విషయంలో అనుకున్న లక్ష్యాలను పూర్తిచేయాలని ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి సూచించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో గృహనిర్మాణ తీరుపై గురువారం ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారుల భాగస్వామ్యంతో చెల్లించాల్సిన రూ.35వేలు విషయంలో ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ఇది వరకు గృహ నిర్మాణ వ్యవహారంలో వార్డుల వారిగా జరిగిన పురోభివృద్ధిని ఆయన పరిశీలించారు. మున్ముందు కూడా లబ్దిదారులతో సమావేశమై వారి ద్వారా రూ.35వేలు చెల్లించేలా వారికి అవగాహన కల్పించాలన్నారు. ఇది వరకు ఎక్కువ మంది లబ్దిదారులతో రూ.35వేలు చెల్లించే విషయమై ప్రత్యేక శ్రద్ధ వహించిన మెప్మా అధికారులను ఆయన ప్రశంసించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టరు వరప్రసాద్, ఆర్డీవో వెంకటేశులు, తహశీల్దార్ మాధవకృష్ణారెడ్డి, మున్సిపల్ కమిషనరు నరసింహారెడ్డి, ప్రత్యేక అధికారి ఆంజనేయులు, మెప్మా అధికారి గంగులయ్య, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

లింగాలలో: గృహ నిర్మాణ కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయాలని ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం గృహ నిర్మాణంపై ఆయన అధికారులతో

సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ గృహ నిర్మాణాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టారన్నారు. లబ్దిదారులతో సమన్వయం చేసుకుని గృహ నిర్మాణాలు వేగవంతమయ్యేలా చూడాలని ఆయన అధికారులకు సూచించారు. ఇప్పటి వరకు ప్రారంభించిన గృహాలను త్వరగా పూర్తిచేస్తే మరోసారి అర్హులను గుర్తించి కొత్త గృహాలను మంజూరు చేస్తామన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి మల్లికార్జున,తహశీల్దార్ శేషారెడ్డి, ఎంపీడీఓ సురేంద్రనాథ్, వైసీపీ నాయకులు బాబురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలపై పన్ను మోత

- రూ.30లక్షలు అదనపు భారం
- మూడేళ్లలో నివాస గృహాలపై 45శాతం
- వాణిజ్య సముదాయాలపై 90శాతం
- పంపిణీకి డిమాండ్ నోటీసులు సిద్ధం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : పారిశ్రామిక ప్రాంతమైన ఎర్రగుంట్ల పురపాలిక పరిధిలోని ప్రజలకు ఆస్తిపన్ను మరింత పెరగనుంది. ఏటా 15శాతం పెంపునకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వడం స్థానిక సంస్థలు ఆమోదముద్ర వేయడంతో ఈ భారం పడనుంది. ఆస్తి మూలధనం విలువ ఆధారంగా పన్ను వేసే విధానాన్ని తీసుకువచ్చిన రాష్ట్ర ప్రభుత్వం దానిని అమలు చేస్తోంది. ఈ నెల నుంచి పెంపునకు ఇప్పటికే అధికార యంత్రాంగం కసరత్తు పూర్తి చేసింది. మొదటి ఆరు నెలలకు సంబంధించిన డిమాండ్ నోటీసుల (పన్ను తాకీదులను) జారీకి సన్నాహాల్లో వేగం పెరిగింది. స్థానిక పురపాలిక పరిధిలో పదివేల వరకు నివాస గృహాలు, సుమారు 850 వరకు వాణిజ్య, పారిశ్రామిక వాడలు ఉన్నాయి. 2021-22 ఆర్థిక సంవత్సరంలో ఆస్తి పన్ను రూ.1.40కోట్ల రాబడి ఉంది. 15శాతం మేర పెంచిన పన్నులతో రూ.1.60కోట్లకు చేరింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.1.60కోట్ల రాబడి ఉండగా మరోసారి పెంచిన పన్నులతో అది కాస్త రూ.1.90కోట్లకు చేరుకుంది. నివాస గృహాలకు సంబంధించి ముచ్చటగా మూడోఏడాది 15శాతం పెరగడంతో 45శాతం మేర పెరిగినట్లు అయింది. అలాగే వాణిజ్య, పారిశ్రామిక వాడలకు సంబంధించి మూడోదఫా 30శాతం పెంచడంతో అది కాస్త 90శాతానికి చేరుకుంది. ఆస్తిపన్నును గతంలో అద్దె ప్రాతిపదికన ప్రామాణికంగా తీసుకునేవారు. కానీ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆస్తి విలువ ఆధారంగా విధింపునకు శ్రీకారం చుట్టింది. ఈ విధానాన్ని 2020-21 ఆర్థిక సంవత్సరం నుంచి అమలు చేస్తోంది. ప్రతి ఆరు మాసాలకు ఒకసారి వసూలుకు నిర్ణయించింది. ఈ మేరకు డిమాండ్ నోటీసులు జారీ చేస్తోంది. పాతపద్ధతిలో ఐదేళ్లకు ఒకసారి ఆస్తి పన్ను సవరించాలన్న నిబంధన ఉన్నప్పటికీ అది అమలు అయ్యేదికాదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చివరిసారిగా 2002లో నివాసభవనాలకు, 2007లో వాణిజ్య భవనాలకు సవరించారు. నూతన విధానం కింద ఏటా పన్ను పెరుగుతూ వస్తోంది. దీంతో భవన యజమానులు గగ్గోలు పెడుతున్నారు. దీని ప్రభావంతో అద్దెలు పెంచాల్సి వస్తోందని వారంటున్నారు. నిజానికి అద్దెకు ఉంటున్న వారికి కూడా ఈ భారం తప్పడం లేదు. రాను రాను పన్నులు మోయలేని భారంగా మారుతున్నాయని పలువురుఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ మారు పన్నులు పెంచడం ద్వారా పట్టణ ప్రజలపై రూ.30లక్షల మేరఅదనపు భారం పడనుంది.

డిమాండ్ నోటీసులకు కసరత్తు: కొత్త ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆస్తిపన్ను వసూలు కోసం అసెస్‌మెంట్ దారులకు డిమాండ్ నోటీసులు అందజేయాలన్న లక్ష్యంతో పురపాలిక లోని రెవెన్యూ అధికారులు కసరత్తు ప్రారంభించారు. కొత్త ఆర్థిక సంవత్సరంలో ఎవరికి ఎంత మేరకు పెరుగుతుందనే దానిపై ప్రస్తుతం లెక్కలు వేస్తున్నారు. జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఎర్రగుంట్లతో పాటు జమ్మలమడుగు కూడా పురపాలికకగా ఉన్న విషయం అందరికీ తెలిసిందే. ఈ రెండు చోట్ల యజమా నులు సైతం పన్ను ఎంత మేరకు ఉంటుందోననే ఆతృతగా ఎదురుచూస్తున్నారు.

ఘనంగా గుడ్‌ఫ్రైడే వేడుకలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరం రైల్వే స్టేషన్ రోడ్‌లోని రోమన్ క్యాథలిక్ ఆరోగ్య మాత పుణ్య క్షేత్రం నందు గుడ్ ఫ్రైడే పండగ సందర్భంగా తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆ పార్టీ ఇన్చార్జి వీఎస్ ఆమీర్ బాబు బాలదాసుతో కలిసి చర్చినందు పాల్గొని ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం అమీర్ బాబూ మాట్లాడుతూ ఏసుప్రభువు శిలువ మరణం త్యాగానికి ప్రతిరూపమని ప్రేమ దయ గలిగిన దేవుడు ప్రపంచంలో మరొకరు లేరని గుడ్ ఫ్రైడే క్రీస్తు మరణానికి నిదర్శనమని ఈస్టర్ పండుగ ఏసుప్రభు మరణాన్ని జయించి సజీవుడైన రోజుగా క్రైస్తవ ప్రజల విశ్వాసం గొప్పదని కొనియాడుతూ క్రీస్తు ప్రభువు పట్ల ఆయన విశ్వాసం వ్యక్తం పరిచారు. యెహోవా దేవుని అజ్ఞాను సారం మానవ పాప పరిహారార్థమై మనుష్య కుమారుడుగా లోకంలో జన్మించిన గొప్ప దేవుడు యేసు ప్రభువని హింసను విడనాడి ఆత్మనుసారము జీవిస్తే మనిషి జీవితానికి పరమార్థం లభిస్తుందనీ అమీర్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆమూరి బాల దాసు, ప్రధాన కార్యదర్శి వికాస్ హరి కృష్ణ, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకుడు కొమ్మలపాటి సుబ్బరాయుడు, ఫాదర్ సున్నం మాణిక్యం, జయ కుమార్, అధికార ప్రతినిధి వరప్రసాద్, బుర్రి రెడ్డియ్యా యాదవ్, రాష్ట్ర మాల మహానాడు నాయకులు కెవి రమణ, సీమకుర్తి కుమ్మర బాబు పాల్గొన్నారు.

ప్రజలందరికి సీపీఆర్ పైన అవగాహన అవసరం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రజలందరికి సీపీఆర్ పైన అవగాహణ అవసరం అని జనవిజ్ఞాణ వేదిక ఆరోగ్య విభాగం కన్వీనర్ డా.కాల్వ విజయనాగేంద్రా తెలిపారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సంధర్భంగా గురువారం స్థానిక పట్టణంలోని రాణి తిరుమల దేవి డిగ్రీ కళాశాల నందు జన విజ్ఞాణ వేదిక ఆధ్వర్యంలో 'మనిషి స్పృహ కోల్పోయినప్పుడు ఏమి చేయాలి'? అనే అంశంపై సదస్సును కళాశాల ప్రిన్సిపల్ చంద్రశేఖర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా డా.విజయనాగేంద్ర మాట్లాడుతూ ఆకస్మాత్తుగా కాని, ప్రమాదవశాత్తు కాని మనిషి ఉన్నట్టుండి స్పృహకోల్పోయినప్పుడు మనం ఆ మనిషికి సీపీఆర్‌ని ప్రధమ చికిత్స చేయడం ద్వారా ఈ వ్యక్తిని కాపాడుకోవచ్చు అన్నారు. ముందుగా అతని కుడి భుజాన్ని తట్టి లేపడం ద్వారా నాడి కొట్టుకుంటుందా లేదా అని గమనించి, శ్వాస ఆడుతుందా లేదా అని నిర్ధారించుకొని సీపీఆర్ చేయడంతో ఆ వ్యక్తిని కాపాడవచ్చు అన్నారు. ఈ ప్రక్రియను అంబులెన్స్/ డాక్టర్‌ని సంప్రదించే లోపు చేయడం వల్ల తగు ఫలితం ఉంటుందని అన్నారు. జన విజ్ఞాణవేదిక రాష్ట్ర కార్యదర్శి తవ్వా సురేష్ మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ అందరి ఆరోగ్యం అనే నినాదపు లక్ష్యం నెరవేరాలంటే ప్రాథమిక ఆరోగ్యంపైన దృష్టి సారించాలని, ప్రజల్లో అవగాహణను ఆరోగ్యంపైన పెంచాలని అన్నారు. ఈ సదస్సు అనంతరం విధ్యార్థులకు సీపీఆర్‌పైన డెమో మరియు ప్రాక్టికల్ నాలెడ్జ్‌ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం తరుణేంద్ర శేఖర్, జేవీవీ జిల్లా ఆరోగ్య విభాగం కన్వీనర్ డా.చక్రధర్, జిల్లా ఉపాధ్యక్షుడు పోలంకి శ్రీరాములు, జిల్లా నాయకులు మురళీగుప్త, శర్వాణి, అధ్యాపక బృందం, విధ్యార్థులు పాల్గొన్నారు.

తులసిరెడ్డి వ్యాఖ్యలపై వైసీపీ నాయకుల ఆగ్రహం

విశాలాంధ్ర-పులివెందుల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పై కాంగ్రెస్‌పార్టీ మీడియా ఇన్‌చార్జి తులసిరెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలపై వైసీపీ విద్యార్థి విభాగం అధ్యక్షుడు పోరెడ్డి జశ్వంత్‌రెడ్డి అలియాస్ నాని, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతూరు రసూల్, కో ఆప్షన్ సభ్యులు దాసరి చంద్రమౌళిలు ఆగ్రహం వ్యక్తం చేవారు. పులివెందుల పట్టణం లో గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ చీటికి మాటికి వైసీపీ ప్రభు త్వంపై తులసిరెడ్డి విమర్శలు చేయడం అయన అవివేకానికి నిదర్శనమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్‌పార్టీ తుడిచిపెట్టుకుపోయినా తులసిరెడ్డి వంటి కుహనా రాజకీయ నాయకులకు ఇంకా బుద్ధి రాలేదన్నారు. ముఖ్యమంత్రి జగన్ తీసుకుంటున్న ప్రతి నిర్ణయానికి రాష్ట్రం ప్రజలు నీరాజనం పడుతుంటే చూసి ఓర్వలేకనే తులసిరెడ్డి చౌకబారు ప్రకటన లు చేస్తున్నారని మండిపడ్డారు. అనేక బృహత్ కార్యక్రమాలను ప్రజలకు చేర వేసిన జగన్‌కు రాష్ట్ర ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. నోరు మంచిదైతే ఊరు మంచిదనే సామెతను తులసిరెడ్డి గుర్తిస్తే బాగుంటుందని హితవు పలికారు.

జగనన్న మా భవిష్యత్తు పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-లింగాల: లింగాలలో మండల వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో గురువారము జగనన్న మా భవిష్యత్తు కార్యక్ర మానికి సంబం ధించిన గోడపత్రా లను గురువారం మండల సచివాలయాల కన్వీనర్ నాగేందర్ రెడ్డి, మండల వైసీపీ నాయకుడు అంబకపల్లి బాబు రెడ్డి ఆధ్వర్యంలో గోడపత్రాలను ్న ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేపటి నుంచి అన్ని సచివాలయాలలో వాలంటీర్లు ,గృహ సారధుల సారధ్యంలో సచివాలయ కన్వీనర్లు ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలిపారు సచివాలయ పరిధిలోని కన్వీనర్లు గ్రామంలోని అందరూ నాయకులను, కార్యకర్తలను వాలంటీర్లను ,గృహసారథులను ఒక ఉమ్మడి కుటుంబంగా ఏర్పాటు చేసుకుని కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు,సింగల్ విండో ప్రెసిడెంట్లు, నాయకులు పాల్గొన్నారు.

ప్రజల వద్దకే వైద్యం

విశాలాంధ్ర-కాశినాయన : ఫ్యామిలీ ఫిజిసియన్ వల్ల ప్రజల అందుకే వైద్యం ఉంటుందని డాక్టర్ ప్రశాంతి తెలిపా రు. కార్యక్రమం ఈ రోజు రాష్ట్ర వ్యాప్త ముగా ప్రారంభం అవుతుంది. ముఖ్యమంత్రి ఈ కార్యక్రమం ప్రా రంభి స్తున్నారు.పల్నాడు జిల్లా చిలకలూరిపేట మండలం లింగం గుంట్ల గ్రామంలో ముఖ్యమంత్రి ఫ్యామిలీ ఫిజిసియన్ కార్యక్రమం ప్రారంభిస్తున్నారు. అందులో భాగముగా ఈ రోజు కాశినాయన మండలం గొంటు వారిపల్లి, సచివాలయం, మధ్యాహ్నం 2గంటలకు వద్ద మాను సచివాల యాలలో ఫ్యామిలీ ఫిజిసియన్ కార్యక్రమం ప్రారంభం అయ్యింది. ఈ కార్యక్రమం లో డాక్టర్ ప్రశాంతి పాల్గొని రోగులకు వైద్యం అందించి మందు లు ఇచ్చారు. ఈ కార్యక్రమం లో పాల్గొని రక్త పరీక్షలు చేయించుకున్నారు. వారిలో రక్త హీనత వున్న వారికి ఐరన్, క్యాల్షియమ్, ఐరన్ సిరఫ్ మందులు ఇచ్చినట్లు డాక్టర్ ప్రశాంతి తెలిపారు. ఈ కార్యక్రమం మండలంలోని 12సచివాలయాలలో జరుగుతుంది అని వైద్యాధి కారి తెలిపారు. దీర్ఘ కాలికజబ్బులు, మంచానికి పరిమితమైన రోగులు, ఆరోగ్య శ్రీ చికిత్స పొందిన వారికి వారి ఇళ్ల వద్దనే పరీక్షలు చేసి మందులు ఇస్తా మని వైద్యాధికారి ప్రశాంతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలఆరోగ్య విస్తరణ అధికారి శ్రీనివాసరెడ్డి, అబ్బర్వర్ చంద్రశేఖర్, సిహెచ్ఓ నాగశిరీష, సచివాలయం ఏయన్‌యమ్ పద్మావతి, కంప్యూటర్ ఆపరేటర్ పద్మజ, 104డ్రైవర్ రవి, ఆశా కార్యకర్త మేరీ హేమలత, గొంటు వారిపల్లి గ్రామప్రజలు పాల్గొన్నారు.

అత్యుత్తమ సేవలే ఎస్బిఐ లక్ష్యం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : మా ఖాతాదారుల నమ్మకమే స్థాయికి చేరింది మా బ్యాంకు ఖాతా దారులకు అత్యుత్తమైన సేవలు అందిం చడమే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లక్ష్యం అని తెలిపారు. ఆ దిశగా ఉత్తమమైన సేవలు అందిస్తూ ఖాతాదారుల మనలను సురగున్నమని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జిఎం కదిరి గుండురావు అమరావతి నెట్వర్క్ 3 పేర్కొన్నారు. ఎస్బిఐ కడప మెయిన్ బ్రాంచ్ శతాబ్ది వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిఎం కదిరి గుండురావు డీజీఎం సిడియో కర్నూల్ డీజీఎం జి లేకామే సన్ కడప ఎస్బిఐ మెయిన్ బ్రాంచ్ ఏజీఎంఆర్ అనిల్ కుమార్ చీఫ్ మేనేజర్ తిరుమల్ మేనేజర్ పవన్ ఇతర బ్యాంక్ అధికారులు జ్యోతి ప్రజ్వలన చేసి శతాబ్ది వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 100 సంవత్సరా లుగా మాతో ప్రయాణించిన ఖాతాదారులకు ధన్యవాదాలు తెలుపుతూ భవిష్యత్లో ఉత్తమ సేవలు అందిస్తామన్నారు. శతాబ్ది వేడుకలు ఖాతాదారుల సమక్షంలో జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. కడప మెయిన్ బ్రాంచ్ ఏజిఎం ఆర్. అనిల్ కుమార్ మాట్లాడుతూ బ్యాంకు అభివృద్ధికి సహకరించిన ఖాతాదారులకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. అభిమానం చూరగొనడం అభినందనీయమన్నారు. పలువురు సీనియర్ ఖాతాదారులు మాట్లాడుతూ ఎజ అందుతున్న సేవలు తమకు సంతృప్తి కరంగా ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా సీనియర్ ఖాతాదారులనుజిఎం, డిజిఎం, ఏజీఎంలు మనంగా సత్కరించి మెమొంటోలు బహుకరించారు. బ్యాంకు అభివృద్ధి పథంలో పయనింప చేసిన కడప మెయిన్ బ్రాండ్ జీఎం గుండూరావును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం జనరల్ సెక్రటరీ ఎం. సునీల్, ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రటరీ చంద్రశేఖర్, అధ్యక్షులు శిరణ్ కుమారెడ్డి, పలువురు బ్యాంకు అధికారులు, ఖాతాదారులు పాల్గొన్నారు.

బ్రహ్మంగారి ఆలయంలో వేలంపాటలు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: ప్రము ఖ పుణ్యక్షేత్రం అయిన వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆలయం నందు ఇటీవల జరిగిన వేలం పాటలో కొన్ని వేలం పాటలు సరైన వేలంపాట జరగకపోవడంతో రద్దుచేసి గురువారం ఉదయం 10గంటలకు ఆలయ ప్రాంగణంలో ఫిట్‌పర్సన్ శంకర్‌బాలాజీ ఆధ్వర్యంలో తిరుపతి ఆర్జేసి ఆఫీసు సూపరిండెంట్ తిరుమల రెడ్డి, మఠం మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించారు. ఆలయ పరిధిలో పుస్తకాలు విక్రయిం చేందుకు వేలంపాట ద్వారా రూ.6లక్షల 65వేలు వేలంపాట ద్వారా ఆదాయం వచ్చినట్లుగా, డిపాజిట్ రూ.1 లక్ష చెల్లించి, వారికి సమయం 15.4.2023 నుండి 31.3.2024 శివరాత్రి, ఆరాధన జయంతి ఉత్సవాల వరకు సమయం ఉంటుందని, పోలేరమ్మ గుడి వద్ద టెంకాయలు అమ్ముకునేందుకు వేలంపాట ద్వారా రూ.3లక్షల 76వేలు, డిపాజిట్ రూ.1లక్ష చెల్లించి వేలంపాటలో పాల్గొన్నారు. దేవస్థానంలోని టీటీడీ లెట్రిన్‌లు పరిశుభ్రంగా ఉంచుకునేందుకు వేలంపాట ద్వారా రూ.76వేలు వేలంపాట ద్వారా డిపాజిట్ చెల్లించి వేలంపాటలో దక్కించు కున్నారు. ఈ వేలంపాటకులు, భక్తుల మధ్య బహిరంగ వేలంపాటలు నిర్వహించినట్లుగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది, పాల్గొన్నారు.

విలేజ్ క్లినిక్‌లో విలీనం చేయాలి

విశాలాంధ్ర-పులివెందుల: అను నిత్యం అందుబాటులో ఉంటూ గ్రామీణ ప్రాంతాలల్లో విశిష్ట వైద్యసేవలందిస్తున్న ఆర్ఎంపి వైద్యులను వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌లో విలీనం చేయాలని ఆంధ్రప్రదేశ్ ఆర్ఎంపి వైద్యుల అసోసియేషన్ కడప జిల్లా అధ్యక్షుడు పాపన్న ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏళ్ల తరబడి గ్రామీణ ప్రాంతాలల్లో వైద్యసేవలం దించే ఆర్ఎంపి వైద్యులను ప్రభుత్వం పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆర్ఎంపి వైద్యులను ప్రభుత్వం మరోసారి పునరాలోచించుకుని విలేజ్ క్లినిక్‌లో విలీనం చేస్తే తమ వంతు కర్తవ్యాన్ని నిర్వహిస్తామన్నారు. అప్పుడు ప్రభుత్వానికి కూడా మంచిపేరు వస్తుందన్నారు. అప్పట్లో తాము అధికారంలోకి వస్తే విలేజ్ క్లినిక్‌లో విలీనం చేస్తామని జగన్ హామీనిచ్చిన విషయాన్ని పాపన్న గుర్తు చేశారు. వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టి నాలుగేళ్లు పూర్తికావస్తున్నా జగన్ ఇచ్చిన హామీ నెరవేరలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆర్ఎంపిలను విలేజ్‌క్లినిక్‌లో విలీనం చేయాలని, ఆ మేరకు ఆరోగ్యశాఖ మంత్రి విడుదల రజనికి తమ విన్నపాన్ని తెలియజేస్తామని వెల్లడించారు.

ప్రైవేట్ టీచర్లు, లెక్చరర్లు బానిసలు కాదు బడిపంతుళ్లు

విశాలాంధ్ర-బద్వేల్ : కడప జిల్లాలోని ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు శ్రీ చైతన్యా, నారాయణ, భాష్యం, వంటి విద్యాసంస్థలు ప్రవేట్ టీచర్లను లెక్చరర్లను అడ్వాన్స్ అడ్మిషన్ల కోసం ప్రచారం తిప్పుతూ బానిసలుగా చూస్తున్నారు. ప్రవేట్ టీచర్లు లెక్చరర్ల మనోభావాలు దెబ్బతినేలా వీధుల వెంబడి ఇంటింటికి ప్రవేట్ టీచర్లను లెక్చరర్లను తిప్పడం చాలా దారుణమని ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంటా వెంకటయ్య యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. అడ్మిషన్లకు తిరుగుతున్న ప్రైవేటు టీచర్లకు గాని లెక్చరర్లకు గాని ప్రమాదవశాత్తు ఏదైనా జరిగితే ప్రైవేటు టీచర్లకు, లెక్చరర్లకు 10 లక్షలు ఆ కుటుంబానికి చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

పేపర్ లీకేజీలో 7మందిపై కేసు నమోదు

మైదుకూరు డీఎస్పీ వంశీధర్‌గౌడ్

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: 3వ తేది జరిగిన తెలుగు పరీక్షా ప్రశ్నాపత్రాన్ని లీకేజ్ వ్యవహారంలో 7మందిపై కేసు నమోదు చేసినట్లుగా మైదుకూరు డీఎస్పీ వంశీధర్ గౌడ్ పేర్కొన్నారు. గురువారం బి.మఠం పోలీస్‌స్టేషన్ నందు విలేకరుల సమావేశంలో డీఎస్పీ వంశీధర్ గౌడ్ మాట్లాడుతూ ఈనెల 3వ తేదిన జరిగిన 10వ తరగతి తెలుగు జవాబు పత్రాన్ని లీకేజీ విశయంలో మేకల గంగాధరగౌడ్‌తో పాటు బాలుడు, బ్రహ్మంగారి మఠం ప్రైవేట్ పాఠశాలకు చెందిన మరో కొంతమందిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కేసు విశయంలో మైదుకూరు రూరల్ సీఐ నరేందర్‌రెడ్డి, బ్రహ్మంగారి మఠం ఎస్ఐ విద్యాసాగర్ చాకచక్యంగా వారు పేపర్ లీకేజి విశయంలో ప్రత్యేక చొరవ చూపించి విచారణ చేపట్టగా బీ.కోడూరు మండలం నగిలేరు గురకుల పాఠశాలలో తెలుగు టీచర్‌గా పనిచేస్తున్న వ్యక్తి బీ.కోడూరులో వారి విధ్యార్థులు పరీక్షలు రాస్తుండగా వారి దగ్గరి నుండి ప్రశ్నాపత్రాన్ని ముబైల్ ద్వారా సేకరించి మైక్రో జిరాక్స్ ద్వారా వైరల్‌చేయడంతో బ్రహ్మంగారిమఠం ప్రైవేట్ స్కూల్‌కు చెందినవారు బయటికి మైక్రో జిరాక్స్ ద్వారా వైరల్ చేసినట్లుగా వారు తెలిపారు. చట్ట వ్యతిరేకంగా చేయడంతో జిల్లా ఎస్పీ అన్బు రాజన్ ఆదేశాల మేరకు వారిని అదుపులోకి తీసుకొని విచారించగా గుట్టు రట్టు చేసినట్లుగా వారిపై కేసు నమోదుచేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ మూర్తి, వారి సిబ్బంది పాల్గొన్నారు.

కోదండరామ స్వామి రథోత్సవంలో పాల్గొన్న బత్యాల

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : రాజంపేట నియోజకవర్గం ఒంటిమిట్టలో కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా 06-04-2023వ తేదీ రథోత్సవం సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ అభ్యర్థి బత్యాల చంగల్ రాయుడు పాల్గొని ముందుగా శ్రీ కోదండరామ స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజాలంకరణలో ఉన్న స్వామివారిని దర్శించుకోగ వేద పండితులు వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి బత్యాలకి పూలమాల వేసి ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం శ్రీ కోదండరామ స్వామి రథోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజన జరిగిన తరువాత ఆంధ్రప్రదేశ్ కు ఒక భద్రాద్రి లాంటి రామాలయం కావాలని, అది ప్రాముఖ్యత కలిగిన ఎంతో ప్రాచీనమైన ఒంటిమిట్ట శ్రీ కోదండ రామాలయం అని గుర్తించి ఒక ప్రత్యేక స్థానం కల్పించి ఆంధ్ర భద్రాద్రిగా గుర్తించిన ఘనత ఆనాడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి దక్కుతుందన్నారు. ఆ నాడు ఆంధ్ర భద్రాద్రిగా నిలబడాలని ఉద్దేశంతో ఎన్నో గుళ్ళు పోటీపడ్డాయి అయినా స్థల పురాణం,గుడి విశిష్టత, ప్రాముఖ్యతను బట్టి రాయలసీమలోని శ్రీ ఒంటిమిట్ట కోదండ రామాలయంను మన రాష్ట్ర భద్రాద్రిగా గుర్తించడం మనందరి అదృష్టం, భద్రాచలంలో తొలిరోజే కళ్యాణం జరిగితే, ఒంటిమిట్టలో నిండు పౌర్ణమి రోజు పండు వెన్నెలలో ఆ చంద్రుడే దిగివచ్చి కళ్యాణాన్ని తిలకిస్తున్నాడేమో అనిపించే విధంగా శ్రీ సీతారాముల వారి కళ్యాణం జరపబడుతుందని ఇది దేశంలో మరి ఎక్కడ కూడా ఈ విధంగా జరగదు ఈ ఒంటిమిట్టలో మాత్రమే ఒక కన్నుల పండుగగా నిండు పున్నమిలో చంద్రకాంతిలో అంగరంగ వైభవంగా జరుగుతుందన్నారు. అప్పటి ముఖ్యమంత్రులు చంద్రబాబునాయుడు ఒంటిమిట్ట అభివృద్ధి కొరకు 100 కోట్లు ప్రత్యేక నిధులు కేటాయించి ఒక మాస్టర్ ప్లాన్ రూపొందించి ఒంటిమిట్ట చెరువుకు ప్రత్యేక పథకం ద్వారా నీటిని తెచ్చి చెరువు నింపి కళ్యాణం తర్వాత సీతారాముల స్వామి వారి తెప్పోత్సవం కూడా నిర్వహించాలని, జాంబవంతుడు విగ్రహాన్ని నెలకొల్పాలని, అప్పట్లోనే పూల ఉద్యానవనాలు ఏర్పరిచి మాడవీధులు విస్తరింపజేసి విస్తరణలో ఇల్లు కోల్పోయిన వాళ్లకి ఒక ప్రత్యేక కోదండ రామస్వామి కాలనీ ఏర్పరిచి వాళ్లకు ఇల్లు కట్టించిన ఘనత, ఇప్పుడున్నటువంటి ప్రస్తుత కళ్యాణ వేదిక, పరిపాలన భవనము, కళ్యాణ మండపము 45 ఎకరాలలో నిర్మించి ఒంటిమిట్టకు ఒక ప్రత్యేక ప్రాముఖ్యతను కల్పించిన ఘనత ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వానికి దక్కుతుంది అని అన్నారు. శ్రీ కోదండ రామస్వామి వారికి ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించే అవకాశం రావడం చాలా అదృష్టం, పూర్వజన్మ సుకృతం అటువంటి అవకాశాన్ని కాలు నొప్పి సాకుతో వదులుకున్న ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చాలా దౌర్భాగ్యుడని, ఇటువంటి వారి చేతుల మీదుగా పట్టు వస్త్రాలు అందుకోవడం సాక్షాత్తు ఆ కలియుగ దైవం శ్రీ కోదండ రామస్వామి వారికి కూడా ఇష్టం లేదని అందుకే ఆయన నోటితోనే నేను రాలేను అని చెప్పించారని అలాగే కాలు బెనికి ఉంటే చిలకలూరిపేటలో ఎలా చిందులేసారని ప్రజలు చర్చించుకుంటున్నారని తెలిపారు. ప్రతిపక్ష పార్టీ తరపున రథోత్సవంలో పాల్గొని రథం లాగడం ఆ కోదండ రామస్వామి వారిని దర్శించుకోవడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. అలాగే ఈ రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో, పాడిపంటలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, మన రాష్ట్రం సుభిక్షంగ ఉండాలని ఆ కోదండరాస్వామిని వేడుకున్నానని, ఇక్కడికి విచ్చేసిన భక్తాదులు అందరికీ కూడా ఆ కోదండరామ స్వామి వారి ఆశీస్సులు మెండుగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గజ్జెల నరసింహారెడ్డి, మండల బీసీ నాయకుడు చింతగింజల సుబ్రమణ్యం, రాష్ట్ర టీడీపీ మహిళా కార్యదర్శి ఓబినేని సుబ్బమ్మ, ఒంటిమిట్ట మండల పార్టీ ఉపాధ్యక్షుడు మౌలాలి, టీడీపీ మాజీ ప్రధాన కార్యదర్శి మీనుగ వెంకటరమణ, రాజంపేట పార్లమెంటు వాణిజ్య విభాగం అధ్యక్షుడు ఆంజనేయులు రెడ్డి, ఉన్నం కిరణ్‌స్వామి, పామూరు సుబ్రమణ్యం, మామిడి ప్రభాకర్, మామిళ్ల కృష్ణయ్య, మామిళ్ల ఈశ్వరయ్య, మోదగల హరి, డా.కృష్ణ, ఆలూరి వెంకటసుబ్బయ్య, పెద్ద ఎత్తున టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
వైఎస్‌ఆర్ కడప జిల్లా



వైభవంగా శ్రీకోదండరాముని రథోత్సవం

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : శ్రీకోదండరామస్వామివారి శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏడో రోజు గురువారం స్వామివారి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం 10.30 గంటలకు ప్రారంభమైన రథోత్సవం సాయంత్రం 5 గంటలకు ముగుస్తుంది. శ్రీ సీతాలక్ష్మణ సమేత కోదండరాములవారు రథాన్ని అధిష్టించి గ్రామవీధుల్లో విహరించారు. భజన బృందాల చెక్కభజనలు, కోలాటాలు చేస్తుండగా భక్తులు రథాన్ని లాగారు. అడుగడుగునా భక్తులు కర్పూర నీరాజనాలు అందించారు. ఆత్మ రథికుడు, శరీరమే రథం, బుద్ధి సారథి, మనస్సు పగ్గం, ఇంద్రియాలే గుర్రాలు, విషయాలే వీధులు. ఈ రీతిలో శరీరాన్ని రథంతో పోల్చడంతో స్థూల శరీరం వేరని, ఆత్మ అందుకు భిన్నమనే ఆత్మానాత్మ వివేకం కలుగుతుంది. రథోత్సవంలో ముఖ్యంగా కలిగే తత్త్వజ్ఞానమిదే. ఈ కార్యక్రమంలో డెప్యూటీ ఈవో నటేష్ బాబు, టెంపుల్ ఇన్స్పెక్టర్ ధనుంజయ, ఇంజనీరింగ్ అధికారులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

విద్యావ్యవస్థను నిర్వీర్యం చేస్తే ప్రభుత్వానికి పుట్టగతులు ఉండవు

విశాలాంధ్ర-కడప రూరల్ : విద్యావ్యవస్థను నిర్వీరయ్యం చేస్తే జగన్ ప్రభుత్వానికి పుట్టగతులుండవని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.శివారెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి చంద్ర పేర్కొన్నారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యకర్తల సమావేశం రారా గ్రంథాలయంలో జిల్లా ఉపాధ్యక్షుడు శివ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథులుగా వారు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ ప్రభుత్వ విద్యాసంస్థలను నిర్వీర్యం చేసే విధంగా ఉన్నాయి అని అందులో బాగంగా నూతన జాతీయ విద్యా విధానాన్ని అమలు చేస్తూ పాఠశాల విద్యకు దూరమవుతున్నారని దీని ఫలితంగా 3లక్షల 50,000 మంది విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలకు వెళ్లారని, 37 వేల ప్రాథమిక పాఠశాలలు 3, 4, 5, తరగతుల విద్యార్థులను కిలోమీటర్ల దూరంలో ఉన్న ఉన్నత పాఠశాలకు తరలించి పాఠశాలలను బలహీనం చేశారు. అదేవిధంగా రాష్ట్రంలో ఎన్ని పూర్తిస్థాయిలో అమలు జరిగితే విద్యా సంస్థలు అన్నిటినీ క్లస్టరైజేషన్ పేరుతో వెయ్యి నుంచి మూడు వేల మంది విద్యార్థులను ఒకే చోటకు తీసుకొని వచ్చి కేంద్రీకరణ చేయడం వల్ల రాష్ట్రంలో 45 వేల

పాఠశాలలు 13 వేల కుదిరించబడితే పేద బడుగు బలహీన వర్గాలకు చదువు అందకుండా పెను ప్రమాదం సంభవించుతు న్నదని దీన్ని ఏమాత్రం ఖాతర చేయని జగన్ సర్కార్ దుర్మార్గంగా రాష్ట్రంలో కేవలం 715 ఉపాధ్యాయ పోస్టులు మాత్రమే ఖాళీ ఉన్నాయని ప్రకటించడం అంటే ఎంత హేయమైన చర్య ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైనదని కావున విద్యార్థుల హక్కులను ఉచిత నిర్బంధ హక్కును జగన్ సర్కార్ కాలరాసున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పైగా ఉపాధ్యాయులతో సంబంధం లేకుండా బైజూస్ కంపెనీలకు విద్యనంత ధారాదత్తం చేసి విద్యార్థులను మరయంత్రాలుగా తయారు చేస్తూ విద్యార్థుల సృజనాత్మక కృత్రిమంగా గండిగడు తున్నారు అని అన్నారు. కావున తక్షణం జాతీయ నూతన విద్యా విధానాన్ని రద్దు చేస్తూ పాఠశాల విద్యను విలీనాన్ని ఆపాలని లేనిపక్షంలో విద్యార్థి పోరాటం తప్పదని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐ ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి గుజ్జల వలరాజు, జిల్లా సహాయ కార్యదర్శి ఎం.అశోక్, శరత్, జ్యోతి, లీలా కృష్ణ, నాయకులు దివ్య, అరుణ్, తేజ, వర్ధన్, చంద్ర గణేష్, మస్తాన్ పాల్గొన్నారు.

మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

విశాలాంధ్ర-బద్వేల్ : స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు జహంగీర్ యువసేన ఆధ్వర్యంలో గురువారం మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జహంగీర్‌భాష మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు వేసవిలో ప్రారంభమవుతాయి. కనుక విద్యార్థులకు ఉపశమనం కలిగేలా మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని గత నాలుగు సంవత్సరాలుగా తమవంతు బాధ్యతగా నిర్వహిస్తున్నామని తెలిపారు. 10 పరీక్షలు రాస్తున్న విద్యార్థులు అందరూ మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ముని రెడ్డి, మాచుపల్లి వెంకటకృష్ణారెడ్డి, రాజన్న, బిజి వేముల చంద్రశేఖర్ రెడ్డి, భూమిరెడ్డి రామసుబ్బారెడ్డి, దానం తదితరులు పాల్గొన్నారు.

తెలుగుభాషా వ్యాప్తికి కృషి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార భాషా సంఘం సభ్యులు డా.తవ్వా వెంకటయ్య ఆర్టీసీ చైర్మన్ ఎ. మల్లికార్జున రెడ్డిని తన కార్యాలయంలో మర్యాద పూర్వకం గా కలిశారు. ఈ సందర్భంగా చైర్మన్ మల్లికార్జున రెడ్డితో తవ్వా వెంకటయ్య మాట్లాడుతూ మీ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ లో ఉన్న రోడ్డు రవాణా సంస్థకు చెందిన బస్సులలో తెలుగుభాషలో ఒక నీతి పద్యం తప్పనిసరిగా ఉండేలా కృషి చేయాలని కోరారు. అందుకు ఆర్టీసీ చైర్మన్ సానుకూలంగా స్పందించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు చేపడతామన్నారు. ఈ ప్రక్రియలో సాహిత్య అభిమానులు, సాహితీకారుల సహకారం కూడా తప్పనిసరి అవుతుందన్నారు. తెలుగు భాష పురోగమనానికి, వ్యాప్తికి, తెలుగు భాషను భావితరాలకు అందించడం కోసం రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఎప్పుడు ముందుంటుందని, అధికార భాష సంఘంతో కలసి అందుకు అనుగుణమైన కార్యక్రమాలకు సంపూర్ణ సహకారం అందించగలమని ఆయన తెలిపారు.

అర్హులందరూ వాత్సల్య పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-పులివెందుల: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన మిషన్ వాత్సల్య సరికొత్త పథకాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని కౌన్సిలరు లక్ష్మీభార్గవి కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎవరైనా పిల్లలు జీరో నుండి 18 సంవత్సరాల వయసు మధ్య గల పిల్లలకు తల్లి లేదా తండ్రి లేదా ఇద్దరు లేని పిల్లల ఆర్థిక లేదా ఇతర అనగా పిల్లల వైద్య విద్య అభివృద్ధి అవసరాలు తీర్చడానికి కొంత సహాయం అందించే నిమిత్తం కేంద్ర ప్రాయోజిత పథకం అయినటువంటి మిషన్ వాత్సల్య స్కాలర్ షిప్ అందజేస్తారన్నారు. ఇది కొన్ని షరతులతో కూడుకొని ఉంటుంది. ఈ స్పాన్సర్ షిప్ ద్వారా పిల్లలకు నెలకు 4000 రూపాయలు అందిస్తారన్నారు. కేంద్ర స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అమలుచేయనున్న ఈ పథకం అభాగ్యులకు ఒక వరమన్నారు. అర్హులందరూ ఈ సథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని భార్గవి కోరారు.

ఆర్వోప్లాంటు ప్రారంభం

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల మండలం మోట్నూతపల్లె గ్రామంలో పాడా నిధుల కింద నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్వోప్లాంటును గురువారం వైసీపీ పులివెం దుల నియోజకవర్గ ఇన్‌చార్జి వైఎస్ భాస్కర్‌రెడ్డి ప్రారంభించారు. గ్రామంలో ఆర్వోప్లాంటు ఏర్పాటు చేయడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తంచేశారు. ప్రజలకు రక్షిత మంచినీరు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని వైఎస్ భాస్కర్‌రెడ్డి ఈ సందర్భంగా వెల్లడించారు. కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు సౌజన్య, వైసీపీ నాయకులు బాలగంగిరెడ్డి, కొప్పల సూర్యనారాయణ, వైసీపీ యూత్ కన్వీనరు వేణుగోపాల్‌యాదవ్, జయకుమార& పాల్గొన్నారు.

రెండోరోజు మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక పాత జూనియర్ కళాశాల సమీపంలో రెండోరోజు మజ్జిగ పంపిణీ చేశారు. ఇక్కడ కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డిల సహకారంతో 4వ వార్డు కౌన్సిలరు పార్నపల్లె కిశోర్ ఆయన తల్లి బాలమ్మ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని బుధవారం ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చే విధంగా కిశోర్ గత ఏడాది కూడా ఇక్కడ మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ దఫా కూడా ఎండతీవ్రతను దృష్టిలో ఉంచుకుని మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం పట్ల ప్రజలు ఉపశమనం పొందుతున్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ చంద్రశేఖర్ అలియాస్ స్వామి, వైసీపీ యూత్ కిరణ్, లక్ష్మీనారాయణ, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగాలు భర్తీ చేయకపోతే పుట్టగతులుండవ్ : ఏఐవైఎఫ్

విశాలాంధ్ర-కడప రూరల్ : రాష్ట్రంలోని గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగాలకు ఏపీపీఎస్సీ గ్రూప్ 2, డిఎస్సి ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) వి.గంగా సురేష్ కోరారు. గురువారం నగరంలోని సిపిఐ కార్యాలయంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అధికారంలోకి రాగానే ఖాళీగా ఉన్న 2,30,000 ఉద్యోగాలు భర్తీ చేస్తామని పదేపదే చెప్పి అధికారం చేపట్టిన తర్వాత భర్తీ చేయకకుండా ఉద్యోగ విరమణ వయసు 62 సంవత్సరాలకు పెంచి నిరుద్యోగులను నట్టేట ముంచిదని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగులను మోసం చేసిన కారణంగానే రాష్ట్రంలోని మూడు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో వైసీపీ అభ్యర్థులు పరాజయం చెందారన్నారు. ఇప్పటికైనా ఖాళీగా ఉన్న ఉద్యోగాలకు వెంటనే నోటిఫికేషన్ ఇచ్చి భర్తీ చేయకపోతే రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో పుట్టగతులు ఉండమన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఏపీపీఎస్సీ గ్రూప్ 2 నోటిఫికేషన్ ఒక్కసారి కూడా ఇవ్వలేదన్నారు. జనవరి నెలలో గ్రూప్ 2 సిలబస్ లో మార్పులు చేస్తున్నామని ప్రకటిస్తూ మార్చిన సిలబస్‌ను వెబ్సైట్లో ఎందుకు పెట్టలేదో చెప్పాలన్నారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల భర్తీకి మెగా డీఎస్సీ విడుదల చేయాలన్నారు. ఏపీపీఎస్సీ గ్రూప్ 2 గ్రామ వార్డు సచివాలయాలు డీఎస్సీ ఉద్యోగాలకు వెంటనే నోటిఫికేషన్ ఇవ్వాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగులు ఆందోళన చేయక తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు బీ దస్తగిరి, సహాయ కార్యదర్శి దేవ రాహుల్ నగర కార్యదర్శి ఎం చైతన్య , జిల్లా కార్యవర్గ సభ్యులు శివ నాగేంద్ర, బలరాం నాయక్,నగర ఉపాధ్యక్షులు నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు లోకజ్ఞానం కూడా అవసరమే

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : గురువారం చింతకొమ్మదిన్నె మండలంలోని జె.కొత్త పల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లను జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి సందర్శించారు ఈ సందర్భంగా అక్కడ చదివే విద్యార్థులతో సమావేశమై విద్యార్థులు అందరూ కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలన్నారు. విద్యార్థులందరూ రెగ్యులర్ పాఠ్యపుస్త కాలే కాకుండా సమాజం గురించి సమాజంలో జరిగే సంఘటనల గురించి పేదరికం గురించి చివరిగా తల్లిదండ్రుల గురించి చదవాలన్నారు. అదేవిధంగా సమాజంలో ఎదుర్కొనే ప్రతి అవమానాన్ని పాజిటివ్ గా తీసుకొని ఉన్నత లక్ష్యం తోటి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు అదేవిధంగా సమాజంలో ఉన్నత స్థానం చేరుకోవడానికి చదువుతోపాటు ఆటలు, పాటలు, మాటలలో నైపుణ్యం సంపాదించాలని ప్రతి ఓటమిని విజయానికి నాందిగా భావించి విజయం కోసం ప్రయత్నం చేయాలని విజయం సాధించేవరకు ప్రయత్నము, పోరాటం ఆపరాదని అదేవిధంగా ప్రతి విద్యార్థి సున్నితమైన మనస్తత్వంను విడనాడి లక్ష్య సాధన కోసం కృషి చేయాలని ఆయన తెలిపారు.మీ తల్లిదండ్రులకు పేదరికం పోవాలన్న సమాజంలో గుర్తింపు రావాలన్నా గౌరవప్రదమైన స్థానం రావాలన్న చదువు ఒకటే ప్రధాన మార్గమని చదువుకు మించిన ఆస్తి మరొకటి లేదని అటువంటి చదువు కోసం, జ్ఞానం కోసం పోటీ పడాలని విద్యార్థులను ఉద్దేశించి జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డా.అంబవరం ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్ కుమార్,సమగ్ర శిక్ష ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్ర శేఖర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు చల్లా అన్నదానం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పౌర్ణమి సంధర్భంగా మైదుకూరు రోడ్డులోని టూటౌన్ పోలీస్‌స్టేషన్ దగ్గర కొలువై ఉన్న శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి గుడి దగ్గర సీమాంధ్ర బీసీ సంక్షేమసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, కృష్ణాలయం చైర్మెన్ చల్లా రాజగోపాల్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా చల్లా రాజగోపాల్ మాట్లాడుతూ పౌర్ణమి రోజు గురువారం పెద్దమ్మ తల్లి గుడి దగ్గర అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఎంతో ఆనందదాయకంగా ఉందన్నారు. అన్నం పరబ్రహ్మ స్వరూపం అని, ప్రతి ఒక్కరు సేవా కార్యక్రమాలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రరాజు, సీతంపల్లె రమణ, చల్లారవి, ఏసునాథరెడ్డి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా దర్గా- ఏ- గఫారియా ఖాదరియా గంధం

విశాలాంధ్ర - కమలాపురం : కమలాపురం దర్గా- ఏ- గఫారియా ఖాదరియా ఉరుసు మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. దర్గా పీఠాధిపతి (ముత్తువలి) సజ్జద్‌ఏ గంధం మహమ్మద్ ఫైజుల్ గఫార్.షాఖాద్రి ఆధారంలో భక్తుల జన సందోహం నడుమున గురువారం అర్ధరాత్రి గంధంఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి గంధం ఇంటి నుంచి ప్రత్యేకంగా అలంకరించిన చాందినితో పాటు గంధం ఊరేగింపుగా నగర వీధుల్లో తీసుకోవచ్చారు. అనంతరం దర్గా -ఏ- గఫారియా దర్గాలో అతి పవిత్రమైన గంధాన్ని స్వామివారి మజార్ల పైకి ఎక్కించడంతో పాటు భక్తులు తమ ఇళ్లకు తీసుకెళ్లారు. అంతకుముందే పక్కిర్ల విన్యాసాలు డప్పు వాయిద్యాలు నడుమున గంధం ఊరేగింపు ఘనంగా కొనసాగింది.

కెనరా ప్రీమియమ్ పేరోల్ ప్యాకేజిని సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : అందరూ ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి కెనరా బ్యాంకు రుణాలు మంజూరు చేయడంలో ముందుంటుందని కెనరా బ్యాంకు కడప రీజనల్ ఆఫీస్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ మురళీ మోహన్, మూలవంక కెనరా బ్యాంకు మేనేజర్ తల్లం ప్రవీణ్ ముఖ్య అతిధిలుగా వచ్చి నగరానికి చెందినవారు యర్రవండ్ల దీపకి స్టాండ్ అప్ ఇండియా క్రింద కెనరా బ్యాంకు మూలవంక వారి బ్రాంచ్ సహకారంతో కొనుగోలు చేసిన హైర్ బస్సు ను వారు గురువారం మూలవంక కెనరా బ్యాంకు వద్ద ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉద్యోగస్తుల కోసం కెనరాబాంక్ కెనరా ప్రీమియమ్ పేరోల్ ప్యాకేజిని రుపొందించిందని తెలిపారు. ప్రధానంగా ఈ ప్యాకేజిలో మినిమం బాలన్స్ అనే నిబంధనలు ఉండదు. అకౌంట్ కు ఇన్సూరెన్స్ సదుపాయం ఉచితంగా లభిస్తుంది. అదేవిధంగా ఎస్ఎంఎస్, నెఫ్ట్, ఐఎమ్‌బిఎస్‌లపై ఎలాంటి చార్జీలు వర్తించవు. అలాగే లాకర్లో డిస్కౌంట్ సదుపాయం కలదు అన్నారు. కావున ఉద్యోగస్తులు అందరు కెనరా ప్రీమియం పెరోల్ ప్యాకేజ్‌ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది నారాయణ, బస్సు ఓనర్ దీప, కుటుంబ సభ్యులు సుబ్బరాయుడు, చరణ్ పాల్గొన్నారు.

లోకేష్‌ను కలిసిన దేవగుడి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను గురు వారం మాజీ ఎమ్మె ల్సీ దేవగుడి నారాయణరెడ్డి కలిశారు. యువ గళం పాదయాత్ర కార్యక్రమంలో భాగంగా అనంతపురం జిల్లా ఉరవ కొండ నియోజకవర్గంలో పర్యటిస్తున్న లోకేష్‌ను నారాయ ణరెడ్డి కలుసుకొని జమ్మల మడుగు అసెంబ్లీ నియోజకవర్గ ప్రస్తుత రాజకీయాలపై కొద్దిసేపు చర్చించారు. ఈ నియోజకవర్గంలో నారాయ ణరెడ్డి కుమారుడు భూపేష్‌రెడ్డి టీడీపీ ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్న నేపథ్యంలో ఈ భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. కాగా ఈ సందర్భంగా నారా లోకేష్ కూడా పార్టీ అజెండాను జనంలోకి సమర్ధవంతంగా తీసుకెళ్లి జరుగనున్న ఎన్నికల్లో అభ్యర్థి గెలుపుకు బాటలు వేయాలని దేవగుడికి సూచించినట్లు ఆ పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. అలాగే యువగళం పాదయాత్ర తీరు తెన్నులపై కూడా వీరి మధ్య చర్చజరిగినట్లు సమాచారం. లోకేష్‌ను కలిసిన వారిలో కొండాపురం మండల టీడీపీ అధ్యక్షులు దండ్లూరు నాగేశ్వరరెడ్డి, చింతారామచంద్రారెడ్డి, పొట్టిపాడు రామిరెడ్డి ఉన్నారు.

భయం గుప్పిట్లో అరటి రైతులు

విశాలాంధ్ర-వేముల: వేసవి వచ్చిందంటే అరటి రైతులు భయం గిప్పిట్లో కాలంగడపాల్సి వస్తుంది. ఏటా పిలువని పేరంటంలా వేసవిలో పెనుగాలులు రావడం సహజం, ఈ పెనుగాలు లు సాగులో ఉన్న అరటితోటలపై విధ్వంసాన్ని సృష్టిస్తాయోనని సాగు రైతులు కలవరసాటుకు గురవుతున్నారు. కచ్చితంగా వేసవి కూడా అరుదెంచింది. ప్రతి ఏటా ఏప్రిల్ చివరి లేదా మే మొదటి రెండో వారంలో పెనుగాలు సంబవిస్తాయి. గత పదేళ్లుగా ప్రకృతి వైపరీత్యాలు అరటి రైతులను వెంటాడుతూనే ఉంటాయి. ఏదో ఒకటి లేదా రెండు సంవత్సరాలు మినహాయిస్తే మిగిలిన సంవత్సరాలల్లో పెనుగాలులు అరటి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేశాయి. పంట నష్టం జరిగినప్పుడు ప్రజాప్రతినిదులు, రాజకీయ నాయకులు సందర్శించడం ఏదో మొక్కుబడిగా రైతులను ఓదార్చడంతోనే కాలం సరిపెట్టుకుంటున్నారని రైతులు వ్యాఖ్యానిస్తున్నారు. పూర్తిస్థాయిలో ఇంత వరకు నష్టపోయిన రైతులకు ఏ ప్రభుత్వం ఇంత వరకు పరిహారం అందించలేదనని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం వాతావరణంలో చోటు చేసుకున్న మార్పుల నేపథ్యంలో పెనుగాలులు ఎలాంటి ఉపద్రవం కలిగిస్తాయోనన్న ఆందోళన సాగు రైతుల్లో వెంటాడుతూనే ఉంది. పులివెందుల నియోజకవర్గం పరిధిలో చక్రాయపేట మండలం మినహా మిగిలిన అన్ని మండలాలల్లో అరటి సాగవుతోంది. వాటి వివరాలిన్నాయి. .లింగాల మండలంలో 4841 హెక్టార్లు, అలాగే పులివెందులలో 19 66.1 మండలంలో 47.4, తొండూరు మండలంలో 132.7, వేంపల్లి మండలంలో 17 61.2, అదేవిధంగా వేముల మండలంలో 21 17.8 హెక్టార్ల చొప్పున సాగుతున్నట్టు అధికారులు వెల్లడించారు. వేలాది రూపాయలు పెట్టుబడి వెచ్చించారు. నెల లేదా నెలన్నర రోజుల్లో దిగుబడి రైతుల చేతికి దక్కనుంది. ఇలాంటి తరుణంలో ప్రకృతి కన్నెర చేస్తే అరటి రైతుల బాధలు వర్ణాతీతం. కావున పెనుగాలుల గండం తప్పిపోవాలని ఆశిద్దాం. ఆకాంక్షిద్దాం.

నేడు సీతారాముల కల్యాణోత్సవం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరం ఎర్రముక్కపల్లి సర్కిల్ వద్దగల శ్రీ సీతారాముల వారి దేవాలయంలో నేడు శ్రీ సీతారాముల కల్యాణోత్సవం నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. గురువారం వారు మీడియాతో మాట్లాడుతూ గత రెండు వందల సంవత్సరాల పురాతన చరిత్ర గల దేవాలయము ఈ సీతారాముల దేవాలయం అన్నారు. ప్రతి ఏడాది సీతారాముల కల్యాణోత్సవము గ్రామోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ సంవత్సరం కూడా శుక్రవారం ఉదయం పదిగంటల నుండి కళ్యాణ మహోత్సవం జరుగును. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలు అన్నదానము నిర్వహిస్తామన్నారు. సాయంత్రం 7:00 నుండి స్వామివారిని రథోత్సవము మేల తాళాలతో చెక్క భజనతో పురవీధులలో అంగ రంగ వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తాదులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు.

యువగళం పాదయాత్రలో పాల్గొన్న ముక్తియార్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ చేస్తున్న యువగళం పాదయాత్రలో గురువారం అనంతపురం సింగనమల నియోజికవర్గంలో ఎన్నికల అబ్జర్వర్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వీఎస్ ముక్తియార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీఎస్ ముక్తియార్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ చేపడుతున్న పాదయాత్రలో ప్రజలు పెద్ద ఎత్తున హాజరై, బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాలనలో ప్రజలు విసిగి పోతున్నారని, రానున్న ఎన్నికల్లో తేదేపా విజయం తధ్యం అన్నా రు. రాష్ట్రాభివృద్ధి జరగాలంటే అది కేవలం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం అన్నారు. ప్రొద్దుటూరు నుండి దాదాపు 50మంది తేదేపా నాయకులు, కార్యకర్తలు లోకేష్ పాదయాత్రలో పాల్గొని సంఘీభావం తెలిపారని వీఎస్ ముక్తియార్ పేర్కొన్నారు.

మిల్లెట్లపై ఎన్‌సీసీ క్యాడెట్ల అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : రోగనిరోధక శక్తిని బలోపేతం చేసుకోవడానికి మిల్లెట్లను ప్రతి ఒక్కరు తమ ఆహారంలో భాగంగా చేసుకోవాలని ప్రభుత్వ పురుషుల కళాశాల ప్రధాన ఆచార్యులు డా. జి. రవీంద్రనాథ్ అన్నారు. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 2023 సంవత్సరాన్ని అంతర్జాతీయ మిల్లెట్స్ సంవత్సరంగా ప్రకటించిన సందర్భంగా కళాశాలలో ఎన్.సి.సి క్యాడెట్లచే అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ ర్యాలీ కళాశాల నుండి ప్రారంభమై కలెక్టరేట్ మీదుగా సైనికుల సర్కిల్ వరకు కొనసాగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్.సి.సి అధికారి లెఫ్టినెంట్ డా. నీలయ్య మాట్లాడుతూ చిరు ధాన్యాలు అయినటువంటి జొన్నలు, కొర్రలు, సజ్జలు,రాగులు, సాములు మొదలైన వాటిలో పిండి పదార్థంతో పాటు ప్రోటీన్లు, పీచు పదార్థం, ఇనుము, క్యాల్షియం వంటి సూక్ష్మ పోషకాలు అధికంగా ఉండడంతో పాటు చక్కెర వ్యాధిగ్రస్తులకు ఈ ఆహారం చక్కెర వ్యాధి నుండి ఉపశమనాన్ని కలిగిస్తుందని అన్నారు. అంతేకాకుండా పలు రకాల క్యాన్సర్ల నివారణకు కూడా ఉపకరిస్తా యని అన్నారు. కావున ప్రతి ఒక్కరూ ఇన్ని ప్రయోజనాలను అందిస్తున్న వీటిని ఆహారంలో ఒక భాగంగా చేసుకుని తమ రోగనిరోధక శక్తిని పెంపొందించుకోవడంతో పాటు ఆరోగ్య భార తావని రూపొందించడంలో భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లెఫ్టినెంట్ మహేష్ మరియు క్యాడెట్లు పాల్గొన్నారు.

ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : కడప జిల్లా బిజెపి కిసాన్ మోర్చా అధ్యక్షుడు ఉట్టి శ్రీనివాసులు స్వగ్రామమైన ఇందిరానగర్ గ్రామముందు బిజెపి 43వ ఆవిర్భావ దినోత్సవం బిజెపి జెండా ఎగురవేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉట్టి శ్రీనివాసులు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీలో కార్యకర్తగా ఉండడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తూ ఈనాడు ఇందిరానగర్ లోని యువత భారతీయ జనతా పార్టీ అభివృద్ధికి ఇతోదికంగా కృషి చేస్తామని త్రికరణ శుద్ధిగా ప్రమాణం చేయడం జరిగినది. తదనంతరం ఓబులాపురం వద్దగల వివేకానంద వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు, బిస్కెట్లు, బ్రెడ్లు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి దంతిక పీరయ్య, బిజెపి కిసాన్ మోర్చా నాయకులు జింక బాలకృష్ణ, దంతిక శేఖర్, పుల్లయ్య,కిరణ్ జగన్ పాల్గొన్నారు.

మైదుకూరులో: మైదుకూరు లోని బిజెపి పార్టీ కార్యాలయం నందు ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అనంతరం భారతీయ జనతా పార్టీ జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమాలలో మైదుకూరు నియోజకవర్గం కన్వీనర్ మాచనూరు సుబ్బారాయుడు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను తీసుకొస్తుందని కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలన్నారు. ఈ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మైదుకూరు నియోజకవర్గం లో కార్యకర్తలను పెంచి పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తానని ముక్తంఠంగా చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు ఆర్ రామకృష్ణ ,రాష్ట్ర కౌన్సిలర్ సభ్యులు జి రాజ మోహన్ రెడ్డి, మాజీ అసెంబ్లీ కన్వీనర్ అన్నపురెడ్డి శేఖర్ రెడ్డి , పార్టీ కార్యకర్త శ్రీనివాస్ పాల్గొన్నారు.

పక్కా గృహాల లక్ష్యాలను త్వరతగతిన పూర్తి చేయాలి

విశాలాంధ్ర-సిద్దవటం : సచివాలయ సిబ్బందికి కేటాయించిన పక్కా గృహాల లక్ష్యాలను త్వరత గతిన పూర్తి చేయాలని ఈఓపిఆర్డీ పులిరామ్ సింగ్ సూచించారు. మండలకేంద్రమైన సిద్దవటం గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం పక్కా గృహాలపై సచివాలయ సిబ్బందితో ఈఓపిఆర్డీ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దవటం సచివాలయం పరిధిలోని జగనన్న కాలనీలో లబ్ధిదారులు పక్కా గృహాలు త్వరితగతిన నిర్మించుకునేందుకు అన్ని రకాల సదుపా యాలు కల్పించడం జరిగిందన్నారు. సచివాలయ సిబ్బందికి కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేసేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాల న్నారు. లబ్ధిదారులు నిర్మించుకున్న గృహాలకు సంబం దించిన బిల్లులు కూడా మంజూరు చెయ్యడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జంగాలపల్లి పంచాయతీ కార్యదర్శి సుప్రజ, డిజిటల్ అసిస్టెంట్ మృణాలిని, వెల్ఫేర్ అసిస్టెంట్ డేవిడ్, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

అన్నమయ్య జిల్లా



ప్రజల అవసరాలను పరిష్కరించలేని ప్రభుత్వాలకు పుట్టగతులు ఉండవు

విశాలాంధ్ర - రైల్వే కోడూరు : ప్రజల అవసరాలను గుర్తించి పరిష్కరించలేని ప్రభుత్వాలకు పుట్టగతులు ఉండవని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జల ఈశ్వరయ్య హెచ్చరించారు. గురువారం సిపిఐ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ అంబేద్కర్ జయంతి రోజు ఏప్రిల్ 14 గురించి 30 వరకు దేశ్ కా బచావో మోడి హటావో అన్న నినాదంతో పాదయాత్రలు ప్రారంభించాలన్నారు. పార్లమెంటేరియన్ పూర్తిగా మోడీ అగౌరవపరచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రపంచం మొత్తం ఆధాని కుంభకోణాల గురించి చర్చించు కుంటున్న మోడీ ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం శోచనీయం అన్నారు. ప్రజాస్వామ్యాన్ని మోడీ అణిసివేస్తున్నారన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్‌తో పాటు నిత్యావసర ధరలు పెరిగిపోతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ పరం ఆపేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రయత్నిం చకపోవడం దారుణం అన్నారు. రైల్వే అండర్ బ్రిడ్జి, కోడూరు వెంకటగిరి రోడ్డు నిర్మాణం కోసం సిపిఐ ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు జరిగాయన్నారు. వాటి నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించి ప్రజల ఇబ్బందులను తొలగించాలని కోరారు. సిపిఐ అన్నమయ్య జిల్లా సహాయ కార్యదర్శి పి మహేష్, నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య, సహాయ కార్యదర్శి గంగాపూరి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

మిద్దె పైనుంచి పడి వృద్ధుడికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-మదనపల్లి: మిద్దె పైనుంచి పడి వృద్ధుడు తీవ్రంగా గాయపడ్డ సంఘటన గురువారం బి.కొత్తకోట మండలంలో జరిగింది. ఇందుకు సంబంధించి బి కొత్తకోట ఎస్సై రామ్మోహన్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. మండలంలోని గట్టు ఎస్సీ కాలనీకి చెందిన మల్లప్ప 61 కొత్తగా మంజూరైన జగనన్న ఇంటిని నిర్మించి క్యూరింగ్ కావడానికి గురువారం మిద్దె పైనుంచి పైపుతో నీళ్లు పడుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి పైనుంచి కింద పడ్డాడు. ఈ ప్రమాదంలో నడుము కాళ్లు విరిగి తీవ్రంగా గాయపడ్డ బాధితున్ని కుటుంబ సభ్యులు వెంటనే, 108 వాహనములు చికిత్స నిమిత్తం మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం వైద్యులు అతనికి మెరుగైన వైద్య చికిత్సలు అందించి పరిస్థితి విషమంగా ఉండడంతో వెంటనే తిరుపతి రుయా ఆసుపత్రికి వెళ్లాలని డాక్టర్స్ సూచించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రూ. 55 వేల మిలటరీ మద్యం సీజ్..

విశాలాంధ్ర-మదనపల్లి రురల్ : మాజీ సైనికుని ఇంట్లో రూ.55 వేల విలువైన మిలటరీ మద్యాన్ని గురువారం మదనపల్లి రూరల్ పోలీసులు స్వాధీనం చేసుకుని నిందితుడిని అరెస్టుచేశారు. మాజీ సైనికుని అరెస్టుకు సంబంధించి రూరల్ ఎస్ఐ సుధాకర్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. మదనపల్లి మండలం, అంకిశెట్టిపల్లి పంచాయతీ, పప్పిరెడ్డిపల్లిలో ఉండే మాజీ సైనికుడు ప్రసాద్ ఇంట్లో మిలటరీ మద్యం అక్రమంగా ఉన్నట్లు సమాచారం తెలియడంతో సిబ్బందితో వెళ్లి ఇంట్లో సోదాలు నిర్వహించామన్నారు. సోదాల్లో రూ. 55 వేల విలువైన 39 బాటిల్లు సీజ్ చేసి నిందితుడిని స్టేషన్కు తీసుకువచ్చి విచారణ అనంతరం కేసు నమోదు చేసి అరెస్టు చేశామని ఎస్ఐ తెలిపారు.

విద్యార్థులు ఉన్నా పాఠశాల సున్నా

విశాలాంధ్ర -రామసముద్రం: ఆ గ్రామంలో చదువుకునేందుకు విద్యార్థులు ఉన్న పాఠశాల లేక విద్యార్థుల భవిష్యత్తు సున్నాగా మారి మూడు కిలోమీటర్లు నడుచుకొని వెళ్లే పరిస్థితి ఏర్పడుతోంది. మండలంలోని ఆర్ నడుంపల్లి పంచాయితీ గుండె వారి పల్లి విద్యార్థుల దీనస్థితి ఇది గ్రామంలో ప్రస్తుతం 17 మంది విద్యార్థులు దిగువ బొంపల్లిప్రభుత్వ పాఠశాలకు మూడు కిలోమీటర్లు వ్యయ విధేయ ప్రయాసలు కోర్చి నడుచుకుని వెళుతున్నారు. ఒకటవ తరగతి ముగ్గురు రెండవ తరగతి నలుగురు మూడవ తరగతి నలుగురు నాలుగో తరగతి ముగ్గురు ఐదో తరగతి ముగ్గురు చదువుతున్నారు ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ కల్పిస్తున్నామని పదేపదే చెబుతోంది. అయితే ఒక గ్రామంలో నిరక్షరాస్యత రాజ్యమేలుతున్న గ్రామంలో పాఠశాల ఏర్పాటు చేయకపోవడం దురదృష్టకరమని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీరే కాకుండా మరికొంత మంది తమకు అనుకూలమైన చోట బంధువుల ఇళ్లలో చదువుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు స్పందించి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ఏర్పాటు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర -రాజంపేట: పట్టణ కేంద్రంలో గురువారం భారతీయ జనతా పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతు గుంట రమేష్ నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పాత బస్టాండ్ కూడలి నందు పార్టీ జెండాను స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ బిజెపి నాయకులకు కార్యకర్తలకు అందరికీ మొదటిగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పట్టుపోగుల ఆదినారాయణ, సీనియర్ నాయకులు అమ్మనేని విజయేంద్ర బాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి జీ.కే నాగరాజు, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు బి సుభద్ర, పట్టణ ఉపాధ్యక్షులు తోట నగేష్, ఉపాధ్యక్షులు డాక్టర్ రేణు ప్రసాద్ రాజు, పట్టణ కార్యదర్శి పి రమణ, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గాదెల శ్రీనివాసులు, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పి సూర్యచంద్ర, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మే 10లోగా హద్దురాళ్ళు నాటే ప్రక్రియ పూర్తి కావాలి

ప్రతిరోజు ఒక రోవర్ 50 హద్దురాళ్ళు పాతాలి- నిర్లక్ష్యం వహిస్తే మాత్రం చర్యలు తప్పవు: కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రీసర్వేలో భాగంగా మే 10లోగా హద్దురాళ్ళు నాటే ప్రక్రియ పూర్తి కావాలని ఆర్డీఓలు, తహసీల్దార్ లు, మండల సర్వేయర్లను కలెక్టర్ గిరీషా పిఎస్ ఆదేశించారు. గురువారం అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి కలెక్టర్ బంగ్లా నుంచి రీసర్వే హద్దురాళ్ళు నాటే ప్రక్రియ పురోగతిపై కలెక్టర్ గిరీషా పిఎస్ వర్చువల్ విధానంలో ఆర్డీఓలు, తహసీల్దార్ లు, మండల సర్వేయర్ లతో సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్ మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారీయ, డిఆర్ ఓ సత్యనారా యణ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఎడి జయరాజ్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... అన్నమయ్య జిల్లాలో మొదటి దశలో 84 గ్రామాలలో రీసర్వే ప్రక్రియ పూర్తి చేసామన్నారు. ఇందులో అత్యంత ప్రాధాన్యతమైనటువంటి ప్రక్రియ స్టోన్స్ నాటేది ఉందని, జిల్లాలో 57,040 స్టోన్స్ నాటాల్సి ఉందన్నారు. హద్దురాళ్ళు నాటే ప్రక్రియలో ప్రతి మండలానికి ఇచ్చినటువంటి టార్గెట్ ను అచీవ్ కావాలన్నారు. డైలీ టార్గెట్ అచీవ్ కాకుండా పెండింగ్ పెట్టుకుంటే వేటు తప్పదని సంబంధిత అధికారులను కలెక్టర్ హెచ్చరించారు. గవర్నమెంట్ రీసర్వే ప్రక్రియ పై చాలా సీరియస్ గా తీసుకొని పనిచేస్తుందని, ఆ దిశగా అధికారులు అందరూ బాధ్యతతో క్రియాశీలకంగా పని చేయాలన్నారు. అనంతరం జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారీయ మాట్లాడుతూ.... రీసర్వేలో మొదటి దశలో పూర్తయిన గ్రామాలలో స్టోన్ ప్లాంటేషన్ త్వరగా పూర్తి చేయాలన్నారు. స్టోన్ ప్లాంటేషన్ కోసం 52 టీములను ఏర్పాటు చేశామన్నారు. ప్రతి రోజు ఒక రోవర్ 50 స్టోన్స్ పాతాలన్నారు. ప్రతిరోజు ప్రోగ్రెస్ మీద సీసీఎల్ఏ పర్యవేక్షణ చేస్తుందన్నారు. వీరబల్లి మండలం ఓదివీడులో రెండు టీములు ఉన్నాయి....రెండు రోవర్స్ ఉన్నాయి.... 50 రాళ్ల మాత్రమే నాటారని... ఇందులో పురోగతి కనిపించాలన్నారు. స్టోన్ ప్లాంటేషన్ మీద తహసిల్దార్లు సీరియస్ గా తీసుకొని పనిచేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓలు, తహసీల్దార్ లు, మండల సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

పుణ్యవంతుడు షఫీ

ప్రతి ఏడాది రంజాన్ మాసంలో అన్నదానం

విశాలాంధ్ర-పీలేరు:- పుణ్యవంతుడైన పీలేరు కు చెందిన షఫీ ప్రతి ఏడాది రంజాన్ మాసాలలో తమ దైన శైలిలో 30 రోజుల పాటు సహార్,ఇఫ్తార్ లకు అక్సా మసీదు నందు వేలాది మందికి అన్నదాన కార్యక్రమాలు చేస్తుంటారు. ఇతనికి పీలేరులో అందరివాడు అతికా షఫీ అని కూడా అంటారు.పీలేరు పట్టణంలో రియల్టర్,బిల్డర్, రాజకీయ నేత, ముస్లిమ్స్ మైనార్టీ నేత అన్ని వర్గాల వారికి సమస్యలు వచ్చిన తన సొంత నిధులతోనే పరిష్కార మార్గంగా చేస్తూ అందరివాడుగా అయినాడు.ఈ నేపథ్యంలో అతికా షఫీ సుధూర ప్రాంతాలలోని వ్యాపారం,ఇతరాత్ర కార్యక్రమాలకు, వ్యక్తిగత కార్యక్రమాలకు వచ్చి చాలావరకు ఉపవాసాలకు సహార్ చేయకుండా ఉండేవారికి పీలేరు పట్టణంలోని అక్షా మసీదు నందు వారికి సహర్ చేపిస్తూ ఐదు పూట్ల ప్రత్యేక ప్రార్థనలతో పాటు సాయంత్రం కఠిన ఉపవాస దీక్ష ముగిసే నాటికి ఇఫ్తార్ కూడా ఇస్తున్న పుణ్యవంతుడు. ఈ సందర్భంగా రంజాన్ మాసాని పురస్కరించుకొని రంజాన్ యొక్క సందేశాన్ని కూడా అధిక షఫీ అందిస్తు ముందుగా "రమదాన్" అనేది ఒక నెల. చాలా వరకు తెలియని వాళ్ళు "రంజాన్" అని అంటారు. చాంద్రమానాన్ని అనుసరించే ఇస్లామీయ కేలండర్ తొమ్మిదవ నెల "రమదాన్", దీనిని ముస్లింలు అత్యంత పవిత్రమైనదిగా భావిస్తారు. దానికి ప్రధానమైన కారణం ' దివ్య ఖురాన్' గ్రంథం ఈ మాసంలో అవిర్భవించడమే! క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే "రమదాన్" మాసం అని చక్కగా సమాధానం తెలిపారు.

ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న వైసీపీ సాగనంపండి

విశాలాంధ్ర-మదనపల్లి: ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న జగన్ ప్రభుత్వాన్ని సాగనంపాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా పిలుపునిచ్చారు. గురువారం మదనపల్లి నీరుగంటి వారి పల్లి లో ఇంటింటా ప్రభుత్వ వ్యతిరేక విధాలను చేనేత కార్మికులకు ప్రచారం చేశారు. ప్రభుత్వ అనాలోచన విధానాల వల్ల వ్యవస్థలన్నీ నిర్వీర్యం అయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీరు గట్టు వారి పల్లెలో చేనేత మగ్గాలు పై ఆధారపడిన కార్మికులు ఉపాధి అవకాశాలు కోల్పోతున్నారని అన్నారు. అధిక ధరల వల్ల సామాన్య ప్రజలు కడుపునిండా తినే పరిస్థితి కూడా లేదన్నారు. గిట్టుబాటు ధర లేకపోవడం వల్ల రైతులు గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికే క్రాప్ హాలిడే ప్రకటించారని గుర్తు చేశారు. ప్రశ్నించే ప్రతి వారిని తప్పుడు కేసులతో వేధిస్తున్నారని అన్నారు. రాష్ట్రాన్ని బటన్ నొక్కే కార్యక్రమంతో అప్పోలో అప్పులు ఊబిలోకి నెట్టారని ఆరోపించారు. ఉద్యోగులు జీతాలు సక్రమంగా రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. గ్రామ పంచాయతీలకు విధులు కేటాయించుకోవడం వల్ల గ్రామ అభివృద్ధి కుంటుపడిందని ఆరోపించారు. ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న జగన్ ప్రభుత్వాన్ని ప్రజలు రాబోయే ఎన్నికల్లో ఇంటికి సాగనంపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వెంకట శివప్రసాద్ భూమి సీడ్స్ రమణ మాజీ కౌన్సిలర్ నీలకంఠ సిద్ధప్ప ఇతర పెద్ద ఇతను చేనేత కార్మికులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతను ఆదుకునేందుకే జాబ్ మేళా : ఎమ్మెల్యే మేడా

విశాలాంధ్ర -రాజంపేట: నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాజంపేట శాసనసభ్యులు మేడా మల్లికార్జున రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో బహుళ జాతీయ 80 కంపెనీలు హాజరు కావడం జరుగుతోందని, నిరుద్యోగ యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సబ్ కలెక్టర్ ఫార్మాన్ అహమద్ ఖాన్ కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజంపేట పార్లిమెంట్ సభ్యులు మిథున్ రెడ్డి ఆదేశాల మేరకు ఏప్రిల్ నెల 15 వ తేదీన శుక్రవారం ఉదయం 9-00 గంటలకు స్థానిక అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ మరియు క్యూస్ కార్ప్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని,నిరుద్యోగ యువతీ , యువకులు సద్వినియోగం చేసుకోవాలని, రాజంపేట శాసనసభ్యులు మేడా మల్లికార్జున రెడ్డి, మరియు జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి తెలియజేశారు. మెగా జాబ్ మేళా కు సంబంధించిన వివరాలను ప్రజాప్రతినిధులు, అధికారులుతో కలసి చర్చించారు. రాజంపేట, రైల్వే కోడూరు నియోజకవర్గాలలోని ప్రతి యొక్క నిరుద్యోగ యువతీ, యువకులు ఈ మెగా జాబ్ మేళా కి హాజరయ్యేల చూడాలని మండల స్థాయి అధికారులను సూచించారు. మరిన్ని వివరాలకు 9740212687, 9885797909 ,9491475836 ఫోన్ నంబర్స్ కు సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో, మునిసిపల్ కమీషనర్ జనార్దన్ రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డి, ఎంపీడీఓ బాలస్వామి, తాసిల్దార్ సుబ్రహ్మణ్యం రెడ్డి, కౌన్సిలర్స్, ఎంపీపీ, జడ్పీటీసీలు మరియు స్కిల్ డేవేలెప్మెంట్ అధికారి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: నియోజకవర్గ అసెంబ్లీ కేంద్రం కోడూరు మండల కేంద్రంలో గురువారం ఉదయం కిసాన్ మోర్చా హార్టికల్చర్ స్టేట్ కన్వీనర్ తోట శ్రీనివాసులు ఆధ్వర్యంలో బిజెపి 43 వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా శీను మాట్లాడుతూ బిజెపి ప్రధాని మోడీ ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి పథకాలు ప్రవేశపెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జయప్రకాష్ నారాయణ వర్మ, జిల్లా కార్యవర్గ సభ్యులు ఊటుకూరు చలపతి, అన్నమయ్య జిల్లా పార్లమెంట్ ఉపాధ్యక్షులు వాక్చర్ల సుబ్బారావు, తోట లక్ష్మినారాయణ,తోట శేఖర్, గుండాలపల్లి ఈశ్వరయ్య, నెల్లూరు పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా రాములోరి కళ్యాణం

విశాలాంధ్ర-రామాపురం : మండలంలోని శ్రీరామ నవమిలో భాగంగా నల్ల గుట్టపల్లి గ్రామ కస్పా లోని రాముల గుడిలో గురువారం కేపీఎల్ ఇన్ఫ్రస్ట్రక్షన్స్ అధినేత కన పర్తి పెంచల్ రెడ్డి కనపర్తి చెన్నారెడ్డిల ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం అంగ రంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు హాజరై స్వామివారి కల్యాణాన్ని దర్శించుకున్నారు. కళ్యాణంలో స్వామికి పట్టు వస్త్రాలను సమర్పించి వేదమంత్రాలతో స్వామివారి కల్యాణం నిర్వహించారు. వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని ప్రజలు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. తదనంతరం వచ్చిన భక్తులకు స్వామివారి ప్రసాదంగా పానకం వడపప్పును సమర్పించారు.

ఆర్యవైశ్యయువత అధ్యక్షుడిగా జయకుమార్

విశాలాంధ్ర -రామసముద్రం: రామసముద్రం మండలం ఆర్యవైశ్య యువత సంఘం అధ్యక్షుడిగా గబ్బారి జయకుమార్ ను ఎన్నుకున్నారు.మండల తెలుగుదేశం పార్టీ నాయకులు జయకుమార్ ను పూలమాలవేసి శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో ఆర్యవైశ్యులకు ప్రత్యేక గుర్తింపు ఉందని తెలిపారు చంద్రబాబు నాయుడు రాజ్యసభకు గతంలో కర్నూలుకు చెందిన టీ జి వెంకటేష్ ను పంపినట్లు గుర్తు చేశారు. జయ కుమార్ ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకు లు కృష్ణంరాజు యాదవ్ శివ శంకర్ స్థానిక రాజేష్ బీసీ నాయకులు వెంకటరమణ శ్రీకాంత్ శంకర్ రెడ్డి మధుసూదన్ గుప్తా సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

ఫ్యామిలీ ఫిజిషియన్ వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-నందలూరు :: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్యామిలీ ఫిజిషియన్ ప్రోగ్రామ్‌లో భాగం గా మండల పరిధిలోని నాగిరెడ్డి పల్లి-3 సచివాలయం పరిధిలోని ఇసుకపల్లిలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరానికి విశేష స్పందన లభించినట్లు వైద్యాధికారి డాక్టర్ చంద్ర శేఖర్ రెడ్డి తెలిపారు. శిబిరంలో మొత్తం 65 మంది వైద్య సేవలు పొందినట్లు వారిలో 45 మంది మధుమేహం, 35 మంది రక్త పోటు, 12 మంది కోలేస్ట్రాల్, 6 గురు గర్భిణీ స్త్రీలు, 4 చంటి బిడ్డల తల్లులు మరియు 10 ఇతర జబ్బులకు వైద్య సేవలు పొందినట్లు మరియు మంచానికి పరిమితమైన 4 గురికి గృహ సందర్శన చేసి వైద్య పరీక్షలు మరియు వైద్య సేవలు అందించినట్లు వైద్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎం ల్ హెచ్ పి హిమ బిందు, ఏ న్ ఎం విజయ, వెంకట సుబ్బయ్య, ఆశలు పాల్గొన్నారు.

పల్లవోలు గ్రామపంచాయతీ తనిఖీ చేసిన డిపిఓ

విశాలాంధ్ర-కలికిరి : స్థానిక మండలంలోని పల్లవోలు గ్రామపంచాయతీని ఆకస్మికంగా డిపిఓ ధనలక్ష్మి తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా%అ% గ్రామ పంచాయతీలోని పంచాయతీ కార్యాలయం రికార్డులు పరిశీలించి తధానంతరం చెత్త సేకరన బృందావనాన్ని పరిశీలించడం జరిగింది, గ్రామ పరిధిలోని అంగన్వాడి సెంటర్ ను తనిఖీ చేయడం కూడా జరిగింది. గ్రామ సచివాలయ సిబ్బందికి రికార్డులు సక్రమంగా మెయింటైన్ చేయాలని ప్రజా సమస్యలపై సర్పంచి ఎల్లవేళలా పనిచేయాలని పిల్లలకు ఇస్తున్నటువంటి పౌష్టికాహారాన్ని నిర్ణీత సమయంలో జాప్యం లేకుండా అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రెడ్డి ప్రసాద్, ఏవో ఆర్ డి అబ్దుల్ ఆజాద్, సర్పంచ్ బీబీ ఆయేషా, ఇష్టియక్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ ఇంటి నుంచి తడి,పొడి చెత్త సేకరించాలి



విశాలాంధ్ర-రాయచోటిటౌన్: పుర పాలక సంఘం పరిధిలోని ప్రతి ఇంటి నుం చి ప్రతి రోజూ తడి పొడి చెత్తను వేరుగా చేసి సేకరిం చాలని పారిశుధ్య విభాగం అధికారులు, కార్య దర్శులకు సిబ్బంది కి మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్ సూచనలు చేశారు. గురువారం పట్టణంలోని పలు వార్డుల లో అయన అధికారులతో కలిసి పర్యటించారు.ఈ సందర్భంగా వర్డుల్లోని ఇళ్ళ వద్ద చెత్త సేకరణ పనితీరును పరిశీలించారు. స్థానికులతో మాట్లాడి చెత్త సేకరణ పట్ల ఆరాతీశారు. పట్టణ ప్రజలు చెత్తను రోడ్లపై,మురుగు కాలువల్లో పారావేకుండా,మున్సిపల్ వాహనాలకు అందించి పట్టణ పరిశుభ్రత కు సహకరించాలని అయన ప్రజలకు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణ శుభ్రతకు అందరూ సహకరించాలని అన్నారు. ప్రతి రోజు చెత్తను ఇంటి దగ్గర లేకుండా చేయడం వలన శుభ్రతతో పాటు ఆరోగ్యానికి శుభసూ చంగా వుంటుందన్నారు. పట్టణ పరిశుభ్రతే లక్ష్యం గా పనిచేయాలని అయన సిబ్బందికి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ రెవె న్యూ ఇన్స్పెక్టర్ మల్లికార్జున పాల్గొన్నారు.

మదనపల్లి ఎఫ్ఆర్ఓగా మదనమోహన రెడ్డి

విశాలాంధ్ర-మదనపల్లి రురల్: మదనపల్లి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ గా కే మదన్మోహన్ రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న ఎఫ్ఆర్ఓ బాలకృష్ణారెడ్డి ఆరు నెలల క్రితం బదిలీపై కడప జిల్లాకు వెళ్లారు. అప్పట్నుంచి ఎఫ్ఆర్ఓ స్థానం ఖాళీగా ఉంది. ఈ క్రమంలో జిల్లా అధికారుల ఆదేశాల మేరకు కుప్పం రేంజిలో పనిచేస్తున్న ఎఫ్ఆర్ఓ కె. మదన మోహన రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. మదనపల్లి ఫారెస్ట్ రేంజ్ పరిధిలో అక్రమ ఎర్రచందనం, శ్రీగంధం, కలప అక్రమ రవాణాను అరికడతామన్నారు. ఎక్కడైనా అక్రమంగా ఎర్ర చందనం ఉన్నట్లు తెలిస్తే సమాచారం ఇవ్వాలన్నారు. సమాచా రం తెలియజేసిన వారి వివరాలను పేర్లను గోప్యంగా ఉంచుతామని చెప్పారు.

వేడుకగా హనుమాన్ శోభా యాత్ర బైక్ ర్యాలీ

విశాలాంధ్ర - రాజంపేట: రాజంపేట పట్టణ కేంద్రంలో హనుమాన్ శోభా యాత్ర కార్యక్రమం గురువారం అత్యంత వేడుకగా నిర్వహించారు.విశ్వహిందూ పరిషత్,భజరంగ దళ్ నిర్వాహకులు వర్ది బోయిన శ్రీధర్,పెంచల్ రెడ్డి,రెడ్డయ్య రాజు ఆధ్వర్యంలో మన్నూరు యలమ్మ ఆలయం నుంచి రైల్వే ఫ్లై ఓవర్ వంతెన వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బీజేపీ పార్లమెంటరి స్పోక్స్ పర్సన్ సాయి లోకేష్,బీజేపీ రాజంపేట ఇంచార్జ్ పోటుగుంట రమేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.ఈ బైక్ ర్యాలీ లో పెద్ద సంఖ్యలో యువత పాల్గొన్నారు.దారి పొడుగునా జై హనుమాన్, భారత్ మాతాకి జై,వందే మాతరం అంటూ వినాదాలతో హోరెత్తించారు. హిందూ మాత ప్రాస్యశ్యాని చాటి చెబుతూ తాము చేపట్టిన హనుమాన్ శోభ యాత్రాకు అనూహ్య స్పందన రావడం చాలా సంతోషంగా ఉందని నిర్వాహకులు వర్ది బోయిన శ్రీధర్ తెలిపారు.పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

మాదక ద్రవ్యాలను విక్రయించకండి: సర్పంచ్

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు గ్రామపంచాయతి లో మెడికో మెడికల్ షాప్ యందు మెడిసిన్ విక్రయించు వారితో పీలేరు సర్పంచ్, జిల్లా పంచాయతి రాజ్ అధ్యక్షులు మరియు జిల్లా అభివృద్ధి సలహా మండలి సభ్యులు, పీలేరు మేజర్ గ్రామ పంచాయతి సర్పంచ్ హబీబ్ బాషా సమీక్షించారు. మాదకద్రవ్యాలను విక్రయించకుండా యువతను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పీలేరు సర్పంచ్ హబీబ్ బాషా అన్నారు. ఆయా మెడికల్ షాపులలో నిషేధిత మాదకద్రవ్యాలను విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడమే కాక పంచాయతీ ఇచ్చే లైసెన్స్ ను పూర్తిగా రద్దు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. గురువారం ఆయన పీలేరు పట్టణంలోని వివిధ మెడికల్ షాపుల యజమానులతో భేటీ అయ్యారు. సాధారణంగా మాదకద్రవ్యాల వల్ల యువత పక్కదోవ పడుతున్నారని దీంతో వారి అమూల్యమైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వార్డుమెంబర్లు అబిద్,షాజహాన్,హబీబ్, నాయకులుమునీర్, నాగార్జున, ఇబ్రహీం, వైద్యులు కార్తీక్,సతీష్, కార్యదర్శి సంయుక్త పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గడికోట దృష్టికి వండాడి గ్రామ సమస్యలు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: వైఎస్ఆర్ ఆసరా కార్యక్రమంలో భాగంగా చిన్నమండెం విచ్చేసిన ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి వైసీపీ సీనియర్ నాయకులు రంగారెడ్డి విజ్ఞప్తి మేరకు వండాడి గ్రామ సచివాలయం సందర్శించారు. గ్రామంలో తూర్పు పల్లె హరిజనవాడ లోని ఇంటి పట్టాలు, ఇండ్లు ఆన్లైన్ చేయాల్సింది గా చేసిన విజ్ఞప్తి మేరకు తహసీల్దార్ తో మాట్లాడి సమస్య పరిస్కారం చేయాల్సిందిగా ఆదేశించారు. సుగాలిల నూతన కాలనీలో కొందరికి ఇండ్లు రాలేదని పిర్యాదు చేయగా సమస్య పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. సర్పంచ్ చింతం ముసల్ రెడ్డి చొరవ తో తమ పరిష్కారం అవుతున్నందుకు హరిజనవాడ ప్రజలు ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి కి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ దేవనాథ్ రెడ్డి కి, సర్పంచ్ ముసల్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ దేవనాథ్ రెడ్డి, సర్పంచ్ ముసల్ రెడ్డి, సీనియర్ వైసీపీ నాయకులు రంగా రెడ్డి, మాజీ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ మల్లూరు రెడ్డివరప్రసాద్, ధనుంజయ్ రెడ్డి, గఫార్, రాము, గంగిరెడ్డి, రమణ తదితరులు పాల్గొన్నారు.

విప్లవాత్మక సంస్కరణలతో ముందుకు వెళుతున్న సిఎం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విప్లవాత్మక సంస్కరణలను ప్రవేశ పెట్టి ముందుకు వెళుతున్నారని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఆధ్వర్యంలో గురువారం కన్వెన్షన్ లో జరిగిన నియోజకవర్గస్థాయి సచివాలయ కన్వీనర్లు, జెసిఎస్ ఇన్చార్జీల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యం తీసుకురావాలన్నారు. టిడిపికి వైసిపి ప్రభుత్వానికి మధ్య తేడాలను ప్రజలకు వివరించాలన్నారు. ఎప్పటికప్పుడు ప్రజల అవసరాలను గుర్తించి పరిష్కరించడానికి కృషి చేయాలన్నారు. ఏప్రిల్ 7 తేదీ నుంచి 20వ తేదీ వరకు జరిగే జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, ఏపీ టూరిజం డైరెక్టర్ వత్తలూరు సాయి కిషోర్ రెడ్డి, జెడ్పిటిసి పాలెం కోట రత్నమ్మ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముద్దలూరు సుబ్బరామరాజు, సర్పంచులు, ఎంపీటీసీలు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు పాల్గొన్నారు. ఎంపిటిసి పందేటి జనార్దన్ రాజు, వివి కండ్రిక సర్పంచ్ శ్రీరాం వినోద్ గజమాలతో ఎమ్మెల్యేతో పాటు హజరైన వైసిపి ప్రముఖ నాయకులకు ఘన స్వాగతం పలికారు.

వేర్వేరు కారణాలతో ఇద్దరు ఆత్మహత్యాయత్నం

విశాలాంధ్ర-మదనపల్లి: వేర్వేరు కారణాలతో ఇద్దరు విషం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడి స్థానిక జిల్లా ఆస్పత్రిలో చేరారు. ఇందుకు సంబంధించి పోలీసుల కథనం మేరకు వివరాలు.. పుంగనూరు నియోజకవర్గంలోని,చౌడేపల్లి పట్టణం మోటారు వీధిలో కాపురం ఉంటున్న కే మురళి 55 కుటుంబీకులతో గొడవ పడి మనస్థాపంతో విషం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. స్థానిక ప్రభుత్వాసుపత్రిలో వైద్య చికిత్సలు అందించి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని మదనపల్లికి తరలించారు. జిల్లా ఆస్పత్రి అత్యవసర విభాగం వైద్యులు అతనికి మెరుగైన వైద్యం అందించిన ఆరోగ్యం కుదుటపడకపోవడంతో వెంటనే తిరుపతి రుయాకు వెళ్లాలని డాక్టర్ల సలహా మేరకు తిరుపతి రుయాకు తరలించారు.. అలాగే మరో ఘటనలో అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లి నియోజకవర్గం పెద్దమండెం మండలం, బండ్రేవు పంచాయితీ, కేతిరెడ్డి గారి పల్లికి చెందిన అమర్నాథ్ రెడ్డి భార్య రమణమ్మ 30 గురువారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో విషం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. మధ్యాహ్నం భోజనానికి ఇంటికి వచ్చిన కుటుంబ సభ్యులు బాధితురాలని గమనించి చికిత్స నిమిత్తం హుటాహుటిన మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్సల అనంతరం ఆమె పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం తిరుపతి రుయా ఆస్పత్రికి తరలించారు. ఘటనలపై పెద్ద మండెం, చౌడేపల్లి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కాలికి ఇనుప మెట్టెలు తెచ్చిన అనర్థం

- గ్యాంగ్రీన్ జబ్బుసోకి కుళ్లిపోయిన పాదం వేలు
- ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల చొరవతో బాధితురాలికి తప్పిన ప్రమాదం

విశాలాంధ్ర-మదనపల్లి: కాలికి ఇనప మెట్టెలు తెచ్చిన అనర్థంతో గ్యాంగ్రీని వ్యాధికి పాదంలోని వేలు కుళ్లిపోయింది.. ప్రభుత్వ జిల్లా ఆస్పత్రి వైద్యుల చొరవతో మెట్టెలు తొలగించి బాధితురాలికి వైద్యం అందించి బాధ నుంచి విముక్తిని చేశారు. వివరాల్లోకి వెళితే.. కర్ణాటక రాష్ట్రం రాయలపాడు కు చెందిన సుబ్బు రెడ్డి భార్య విజయమ్మ 70 కాళీ పాదానికి వెండి మెట్టెలు బదులు ఇనుప మెట్టెలు ధరించింది. దీంతో కాళీ బొటనవేలి పక్కన ఉన్న రెండవ వేలు చిన్న కురుపు కారణంగా గాయం ఏర్పడి గంగ్రీ జబ్బు చొకింది. వేలు మొత్తం తినేయడంతో ఆసుపత్రికి వచ్చిన బాధితురాలని డాక్టర్ పాల్ రవికుమార్ బృందం విజయమ్మ కాలిమెట్టలను తొలగించారు. అనంతరం వైద్యం అందించి ఆమెకు బాధ నుంచి విముక్తిని కలిగించారు.

హిందువులు ధర్మకర్తగా ఉన్న దర్గాకు ప్రభుత్వ గుర్తింపు హర్షణీయం

విశాలాంధ్ర - కమలాపురం : నగరంలోని హిందు ముస్లింల ఐక్యతకు ప్రతీకగా వెలిసిన దర్గా..ఏ.. గఫారియా ఖాధరియా దర్గా కు రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు రావడం హర్షణీయమని, తెలుగునాడు ప్రజా సేవ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి కాశీ భట్ల సత్య సాయినాథ్ శర్మ అన్నారు. బుదవారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ లిప్రొద్దుటూరు నగరానికి చెందిన నామ నాగయ్య శ్రేష్టి కుటుంబీకులు ధర్మకర్తలుగా కమలాపురం పట్టణం లో హిందువులు దర్గా నిర్మాణం చేసారన్నారు. దర్గా ఏర్పడి అనేక దశాబ్దాలు అయినప్పటికీ లక్షలాది మంది భక్తులు ఉన్నప్పటికీ, ప్రభుత్వ గుర్తింపు రాలేదన్నారు ప్రస్తుతం జిల్లా వాసి ముఖ్యమంత్రి గా ఉండడం తో కమలాపురం దర్గాకు ప్రభుత్వ గుర్తింపు రావడం చాలా సంతోష కరమైన పరిణామన్నారు. కమలాపురం దర్గాకు ప్రభుత్వ గుర్తింపు ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి సాయినాథ్ శర్మ కృతజ్ఞతలు తెలిపారు కమలాపురం పట్టణంలో ఎంతో చారిత్రాత్మకంగా ఉన్న దర్గాకు ప్రభుత్వ గుర్తింపు రావడం, ఉరుసు ఉత్సవాలకు ప్రభుత్వ లాంఛనాలు ప్రోటోకాల్ నిబంధనల ప్రకారం ఏర్పాటు చేయడం చాలా అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. కమలాపురం ప్రాంతంలోని హిందూ ముస్లింల ఐక్యతకు హజరత్ అబ్దుల్ గఫార్ షా ఖాద్రీ, హజరత్ దస్తగిరి షా ఖాద్రీ హజరత్ మౌలానా మౌల్వి ఖాదర్ మొహిద్దిన్ షా ఖాద్రి, హజరత్ జహరుద్దీన్ షా ఖాద్రి ఎంతో మహిమలు చూపుతూ ప్రతీకగా నిలిచి ఉన్న దర్గాకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక గుర్తింపు ఇవ్వడం కమలాపురం ప్రాంత వాసుల అదృష్టంగా భావిస్తున్నా నన్నారు కమలాపురం ఉరుసు ఉత్సవాలను, ఈ ప్రాంతంలోని హిందూ ముస్లింలు అందరూ సమైక్యంగా పండుగలాగా జరుపుకోవాడం గత అనేక దశాబ్దాలుగా ఆనవాయితీగా వస్తోం దన్నారు. దర్గాకు ప్రభుత్వ గుర్తింపు రావడానికి హజరత్ ఫైజల్ గఫార్ షా ఖాద్రి, వారి సోదరులు ఇస్మాయిల్ తదితరులు విశేష కృషి చేయడం అభినందనీయమన్నారు.

వైయస్సార్ ఆసరా పొదుపు సంఘాల మహిళల ఆర్థిక ప్రగతికి ఆసరా: ఎమ్మెల్యే

విశాలాంధ్ర -కమలాపురం : వైయస్సార్ ఆసరా పొదుపు సంఘాలకు మహిళల ఆర్థిక ప్రగతికి ఆసరా నిలిచిందని కమలాపురం శాసనసభ్యుడు పి రవి రెడ్డి పేర్కొన్నారు. స్థానిక మండల అభివృద్ధి కార్యాలయం ఆవరణంలో గురువారం మండల వైయస్సార్ ఆసరా సదస్సు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కమలాపురం శాసనసభ్యులు పి రవి రెడ్డి తనయుడు చింతకొమ్మదిన్నె జెడ్పిటిసి సభ్యుడు నరేన్ రామానుజన్ రెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా శాసన సభ్యుడు మాట్లాడుతూ జగనన్న పాదయాత్రలో అక్కాచెల్లెమ్మలకు ఇచ్చిన హామీలను నెరవేర్చు అన్నారు ఎన్నిక సమయాలకు డ్వాక్రా రుణాలు నాలుగో విడత మాఫీ చేస్తామని చెప్పి నేటికీ మూడో విడతగా నిధులు మంజూరు చేశారన్నారు కమలాపురం మండలంలోని వైయస్సార్ మూడో విడత లో భాగంగా ఎనిమిది వందల సంఘాలకు అందులోని ఎనిమిది వేల సభ్యులకు 6.53 కోట్ల మెగా చెక్కును అందజేశారు అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న వారి అభివృద్ధికి సీఎం జగన్ చేయూత ఇవ్వడం తప్పు అని ఆయన ప్రతిపక్ష లను ప్రశ్నించారు జగన్ పాలనలో సంక్షేమ ఫలాలు అందిస్తుందన్నారు అందులో భాగంగా ముఖ్యమంత్రి వైయస్సార్ జగన్ విద్య వైద్య రంగాలకు పెద్దపీట వేశారన్నారు విద్యా దీవెన అమ్మఒడి వసతి దీవెన నాడు నేడు పథకాలు పెట్టి విద్యారంగంలోని అత్యున్నత మార్పులు తీసుకొచ్చినారన్నారు తల్లితండ్రులు తమ పిల్లలను బాగా చదివించుకోవాలని ఆయన ఆక్షేపించారు జగన్ అధికారం చేపట్టినాటికి ఖజానాల 100 కోట్ల రూపాయలు మాత్రమే ఉన్నాయని ఓ పత్రికలో రాశారన్నారు అలాంటిది రో 2.20 లక్షల కోట్లు అన్నిధులను వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రజల ఖాతాల్లోకి నేరుగా మన రాష్ట్ర సీఎం జగన్ జమ చేశారన్నారు వాలంటరీ వ్యవస్థ ద్వారా ప్రజలకు సూపర్ అపాలన అందించడంలో వాలంటరీ వ్యవస్థ కూడా సహకరిస్తుందని తెలిపారు ప్రజల సంక్షేమం కోసం పని చేయని చంద్రబాబును ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించే జగన్ ప్రభుత్వంపై తోడేళ్ల గుంట నక్కలు దుష్ట శక్తులు చేస్తున్న దుష్ట ప్రచారాలను ప్రజలు తిప్పికొట్టేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు ధర్మం నాయం వైపు నిలబడిన జగన్ అండగా నిలవాలని ఆయన తెలిపారు గత చంద్రబాబు పాలన అంత మోసం దగా లతో కొనసాగిందన్నారు పకృతి కూడా జగన్ పాలనకు సానుకూలంగా ఉందని తెలిపారు జగన్ ను మళ్లీ సీఎం అయ్యేందుకు ప్రతి గృహిణీ అక్క చెల్లెలు అవ్వ తాతలు ఆశీర్వదించాలని కోరారు. అంతకుముందే వెలుగు సిబ్బంది శాసనసభ్యుడు పి రవి రెడ్డి తనయుడు నరేన్ రామానుజన్ రెడ్డికి కోలాటాలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఏడి నరసింహారెడ్డి మండల అభివృద్ధి అధికారి శేషాచలం తాసిల్దార్ నారాయణరెడ్డి నగర పంచాయతీ కమిషనర్ రాజశేఖర్ మండల కన్వీనర్ ఉత్తమ రెడ్డి డిసిసి బ్యాంక్ వైస్ చైర్మన్ రాజుపాలెం సుబ్బారెడ్డి హార్టికల్చర్ రాష్ట్ర సలహాదారుడు ప్రసాద్ రెడ్డి మండల అధ్యక్షురాలు గండి భారతి మండల ఉపాధ్యక్షుడు కేశవరెడ్డి జడ్పిటిసి సుమిత్ర రాజశేఖర్ రెడ్డి రాష్ట్ర మైనార్టీ వెల్ఫేర్ (విజిలెన్స్) కమిషనర్ సభ్యుడు సయ్యద్ హదాయతుల్లా ఎస్ ఆర్ టి రాష్ట్ర మైనింగ్ డైరెక్టర్ ప్రతాప్ రెడ్డి బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ గఫర్ భాషా సర్పంచుల సంఘం అధ్యక్షుడు గంగవరం రాం సుబ్బారెడ్డి నగర పంచాయతీ చైర్ పర్సన్ మోపురి మేరీ వైస్ చైర్మన్ లు మరుజోలు శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు.

ప్రజలకు గంగమ్మ తల్లి ఆశీస్సులు వుండాలి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ఎల్లవేళలా ప్రజలకు గంగమ్మ తల్లి ఆశీస్సులు వుండాలని టీడీపీ బీసీ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ గురిగింజకుంట శివప్రసాద్ నాయుడు(గుట్ట బాబు) ఆకాంక్షించారు. రాయచోటి మండల పరిధిలోని మాధవరం గ్రామం కురవపల్లిలో వెలిసి శ్రీ గంగమ్మ తల్లి ని గురువారం ఆయన దర్శించుకున్నారు. పుల్లగూర రామాంజులు అధ్వర్యంలో గ్రామస్తులు ఆయనను సన్మానించారు. అనంతరం గుట్టబాబు మాట్లాడుతూ మహిమగల గంగమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలు పాడి పంటలతో సుభిక్షంగా వుండాలని కోరుకున్నట్లు తెలిపారు. అలాగే ప్రజలు కూడా నిండు ఆరోగ్యంతో వుండాలని గంగమ్మతల్లి ని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయచోటి మండల క్లస్టర్ ఇంచార్జ్ మహదేవ్ పల్లె రమణారెడ్డి, జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు పుల్లగూర రామాంజులు, రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షుడు గుర్రం సుబ్బయ్య నాయుడు, జగన్, భాస్కర్ నాయుడు, కిరణ్ కుమార్, సాయికుమార్, అశోక్ కుమార్, రాయచోటి ప్రధాన కార్యదర్శి జాతీయ బీసీ సంక్షేమ సంఘం కుర్రపోతుల శివశంకర్, ఉపాధ్యక్షులు శబరిష్, గంగాధర, రాయచోటి నియోజకవర్గం కమిటీ మెంబర్ విశ్వనాథ నాయుడు, దుగ్గనపల్లి వెంకటరమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నమ్మిన వారికి నిత్య జీవం ఏసుక్రీస్తు నేడు గుడ్ ఫ్రైడే

విశాలాంధ్ర -రాజంపేట: భూమిపై అవతరించిన దైవ కుమారుడు ఏసుక్రీస్తుకు కల్వరిగిరిపై శిలువచేసిన రోజు గుడ్ ఫ్రైడే. కల్వరి వద్ద ఆయన మరణం తాలుకా జ్ఞాపకాలను క్రైస్తవ విశ్వాసకులకు గుర్తుచేసుకునే రోజు ఇది. పవిత్ర వారంలోని మూడు రోజులలో భాగంగా ఈస్టర్‌కు ముందు వచ్చే శుక్రవారాన్ని క్రైస్తవులు గుడ్ ఫ్రైడేను జరుపుకుంటారు. దీనిని హెూలీ ఫ్రైడే, బ్లాక్ ఫ్రైడే, గ్రేట్ ఫ్రైడే అని కూడా పిలుస్తారు. సువార్తల ఆధారంగా క్రీస్తును శిలువ చెయడం దాదాపుగా శుక్రవారమే జరిగింది. లోకానికి శాంతి దూతగా వచ్చిన యేసుక్రీస్తును రెండువేల ఏళ్ల క్రితం ఇదే శుక్రవారం కల్వరి గిరిపై క్రీస్తును శిలువ చేశారు. పాదాలు, చేతుల్లోకి మేకులు దించిన సమయంలో రక్తమోడుతున్న దేహంతో క్రీస్తూ ఇలా ప్రార్థించారు.

దేవా! నా దేవా....నన్నెందుకు చేయివిడిచావు! అంటూ క్రీస్తు ఆర్తనాదాలు నింగి వరకు ప్రతిధ్వనించాయి. వీళ్ల చేస్తున్నదేంటో వీరికి తెలియదు కాబట్టి వీరిని క్షమించు' అని ప్రార్థించారు. మానవాళి పాప ప్రక్షాళన కోసం ప్రాణాన్ని విడిచి మరణాన్ని ఓడించారు క్రీస్తు అని బైబిల్‌లొ పేర్కొన్నారు. అందుకే ఈ రోజును గుడ్ ఫ్రైడే, గ్రేట్ ఫ్రైడేగా క్రైస్తవులు జరుపుకుంటారు. ఈ రోజున క్రైస్తవులు చర్చిలకు వెళ్ళి ఏసు ప్రభువును ఇలా ప్రార్థిస్తారు. క్రిస్మస్ తర్వాత క్రీస్తు పేరిట ప్రార్థనలు, ప్రాయశ్చిత్తం, ఉపవాసాలను పాటిస్తారు. ఇవి 'ఈస్ట్ వెడ్నెస్‌డే' నుంచి ప్రారంభమై గుడ్ ఫ్రైడే రోజున పరిసమాప్తమవుతుంది. దీనినే లెంట్ అని అంటారు.ఇదే రోజున క్రీస్తును శిలువ చేశారు కాబట్టి దీనికి గుర్తుగా క్రైస్తవులను శిలువను చర్చిలలో ఉంచి ప్రార్థిస్తారు. ప్రతి ఒక్కళ్లూ వచ్చి ఆ శిలువను ముద్దాడుతారు. తర్వాత మధ్యాహ్నం నుంచి మూడు గంటలవరకు సేవలుంటాయి. ఈ సమయంలో క్రీస్తు సిద్ధాంతాల నుంచి ఏదో ఒక దానిని చదివి భక్తులకు వినిపించి వారిచేతకూడా చదివిస్తారు. ఆ తర్వాత చర్చిలలో ప్రవచనాలు, ధ్యానం, ప్రార్థనలు జరుగుతాయి. ఈ సందర్భంగా క్రీస్తును ఎలా శిలువ చేసేరనేదానిపై మత పెద్దలు ఉపన్యాసం చేసి క్రీస్తును స్మరించు కుంటారు. తర్వాత అర్ధరాత్రికి సాధారణ కమ్యూనియన్ సర్వీస్ ఉంటుంది. అంటే సామూహిక ప్రార్థనలలో క్రీస్తు స్తుతిపథాన్ని గుర్తు చేసుకుంటారు. కొన్నిచోట్ల నల్లటి వస్త్రాలు ధరించి భక్తులు క్రీస్తును స్మరిస్తూ ఒక సమారోహాన్ని ఏర్పాటు చేసి, కృత్రిమ అంతిమ సంస్కారాలు కూడా నిర్వహిస్తారు. క్రైస్తవ ధర్మాన్ని పాటించేవారు గుడ్ ఫ్రైడే రోజున ప్రాయశ్చిత్తం, ప్రార్థనలు చేసుకునే రోజు. ముఖ్యంగా ఈ రోజు చర్చిలలో గంటలు మోగవు. కాథలిక్ చర్చి గుడ్ ఫ్రైడేను ఒక ఉపవాస దినంగా పరిగణించింది. ఇది చర్చి లాటిన్ మతవిశ్వాసాలలో కేవలం తేలికైన ఆహారం తీసుకోబడుతుందని చెప్పబడింది. గుడ్ ఫ్రైడే నిర్వహించిన దేశాల్లో మధ్యాహ్నం 3 నుంచి కొన్ని గంటల వరకు మధ్యాహ్నపు సామూహిక ప్రార్థనా సేవ నిలిపివేస్తారు.సువార్తల ఆధారంగా క్రీస్తును దాదాపుగా శుక్రవారమే శిలువ చేశారు. రెండు వేర్వేరు సమూహాల ప్రకారం గుడ్ ఫ్రైడే క్రీ.శ. 33గా జరిగినట్టు భావిస్తారు. వాస్తవానికి బైబిలికల్, జూలియన్ క్యాలెండర్ల మధ్య ఉన్న వ్యత్యాసాలు, చంద్రవంక ద్వారా ఐజాక్ న్యూటన్ మాత్రం ఇది క్రీ.శ.34లో జరిగినట్టు తెలిపారు. ఏసుకు శిలువ వేసినప్పుడు చంద్రుని కాంతి తగ్గిపోయి చీకట్లు అలముకోవడం, అదే రోజున శుక్రవారం క్రీ.శ 33 సంవత్సరం ఏప్రిల్ 3 న గ్రహణం ఏర్పడటం వైవిధ్యమైన ఖగోళపరమైనది మూడో విధానం.

అక్క చెల్లెమ్మలకు బాసట వైఎస్ఆర్ ఆసరా

- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న జగనన్న
- అర్హతే ఆధారంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు
- మహిళ సాధికారతే లక్ష్యంగా జగన్ పాలన
- ఆసరా సదస్సులో ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అక్క చెల్లెమ్మలకు తోడుగా వెన్నుదన్నుగా ఆసరాగా ఈ పథకం ఎంతో చేయూతనందిస్తుందని వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు.గురువారం మండలకేంద్రమైన సంబేపల్లెలో ఎంపీపీ ఆవుల నాగ శ్రీ లక్ష్మీ అధ్యక్షతన మూడవ విడత వైఎస్ఆర్ ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ అలుపెరగని పాదయాత్రలో అక్క చెల్లెమ్మలుకు జగనన్న ఇచ్చిన హామీ వైఎస్ఆర్ ఆసరా నేడు మూడు విడతలుగా కార్యరూపం దాల్చిందన్నారు. చంద్రబాబు ఎన్నికల సమయంలో బేషరతుగా డ్వాక్రా ఋణమాఫీ చేస్తానని చెప్పి అమలు చేయక పసుపు కుంకుమ పేరుతో మభ్యపెట్టారన్నారు. జగన్ తన సుదీర్ఘ పాదయాత్ర లో అక్క చెల్లెమ్మల కష్టాలను చూసి ఎన్నికల నాటికి ఆయా సంఘాలుకు బ్యాంకుల్లో ఉన్న రుణాన్ని నాలుగు విడతలుగా మాఫీ చేస్తామని ఇచ్చిన హామీని నేడు రెండవ విడతలుగా అమలు చేయడం జరుగుతోందన్నారు. సంబేపల్లె మండలంలో మూడవ విడత లో 543సంఘాలకు రూ 4.65 కోట్లు లబ్ధి జరుగుతోందన్నారు.

అర్హతే ఆధారంగా సంక్షేమ పథకాల లబ్ధి: జగనన్న పాలనలో అర్హతే ఆధారంగా సంక్షేమ పథకాల లబ్ధి అందుతోందన్నారు.నాడు నేడుతో ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడంజరుగుతోందన్నారు. అక్క చెల్లెమ్మల కోసం చేయూత, సున్నా వడ్డీ, అమ్మ ఒడి, విద్యా దీవెన తదితర ఎన్నో పథకాలును అమలు చేసి ఇచ్చిన మాటను నిలబెట్టుకు న్నారన్నారు.డ్వాక్రా అక్క చెల్లెమ్మలును లక్షాధికారులుగా చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చిన ఘనత సీఎం జగన్ కు దక్కుతుందన్నారు.

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే జగనన్న ఆశయం: సమాజ పరిస్థితులకనుగుణంగా మహిళల్లో మార్పురావాలని శ్రీకాంత్ రెడ్డి ఆకాంక్షించారు. మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు జగనన్న ప్రభుత్వం మల్టీ నేషనల్ కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకుని వారికి శిక్షణ ఇచ్చి వ్యాపార రంగాలలో అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టిందన్నారు. మహిళల భద్రత కోసం దిశ చట్టాన్ని ఏర్పాటు చేసిందన్నారు .వైఎస్ఆర్ ఆసరా, చేయూత పథకాల ద్వారా ఆర్థికాభివృద్ధికి కృషిచేస్తోందన్నారు. టైలరింగ్, బ్యూటీషియన్స్ లలో శిక్షణను పొందాలన్నారు. అప్పడాలు, ఊరగాయలు , పొడుల తయారీ ఉత్పత్తులుకు ప్రభుత్వం సబ్సిడీతో కూడిన రుణాలును అందిస్తుందన్నారు. బ్యాంకు లింకేజీ రుణాలను రూ 5 లక్షల నుండి రూ 20 లక్షలు వరకు ప్రభుత్వం అందిస్తోందన్నారుజగన్ పాలనలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అంది మేలు చేయడం జరిగిం దన్నారు. ప్రజలుకు మేలు జరిగి ఉంటే అటు పార్టీకి,ప్రభుత్వానికి అండగా నిలవాలని ఆయన కోరారు. సంబేపల్లె మండలంలోని 543 స్వయం సహాయక సంఘాలకు మూడవ

విడత వైఎస్ఆర్ ఆసరా కింద రూ 4.65 కోట్ల నిధుల మెగా చెక్ ను ప్రజా ప్రతినిధులుతో కలసి శ్రీకాంత్ రెడ్డి లబ్ధిదారులకు అందచేశారు. ఎంపీపి ఆవుల నాగశ్రీ లక్ష్మీ మాట్లాడుతూ మహిళాపక్షపాతిగా సీఎం జగన్ పేరొందుతు న్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిఎం ఎస్ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి జడ్పిటిసి గొర్ల కవిత మాజీ జెడ్పిటిసి గొర్ల ఉపేంద్ర రెడ్డి గొర్ల రమేష్ రెడ్డి సర్పంచులు ఉదయ్ కుమార్ రెడ్డి చిదంబరెడ్డి అంచల రామచంద్ర వెంకట్ రమణ నాయక్ వైస్ ఎంపీపీ పొత్తూరు రవీంద్రనాయుడు ఎంపీటీసీలు భద్రయ్య శ్రీధర్ రెడ్డి మాజీ సర్పంచులు వెంకటరమణారెడ్డి వెంకటరమణ వైసీపీ నాయకులు వాసుదేవరెడ్డి కాకులపల్లి రమణారెడ్డి అమరనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు

రాజ్యాంగ రక్షణ రణభేరికి తరలిరండి

దేశప్రేమికులలకు వీసీకే పార్టీ పిలుపు

విశాలాంధ్ర-మదనపల్లి రూరల్: విడుదలై చిరుతైగల్ కట్చి (వీసీకే పార్టీ) ప్రథమ రాష్ట్ర మహాసభను పురస్కరించుకొని, ఈనెల 8వ తేది మదనపల్లె పట్టణంలోని బి.టి. కళాశాల గ్రౌండ్ నందు "రాజ్యాంగ రక్షణ రణభేరి" పేరుతో నిర్వహిస్తున్న ప్రగతిశీల శక్తుల ఐక్యతా మహాసభకు దేశ ప్రేమికులంతా స్వచ్ఛందంగా తరలివచ్చి విజయవంతం చేయాలని, ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీటీయం. శివప్రసాద్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక బాస్ కార్యా లయం వద్ద శివప్రసాద్ వీసీకే పార్టీ నాయకులతో కలిసి,రాజ్యాంగ రక్షణ రణభేరి వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ ఎనిమిదేళ్ల బీజేపీ పాలనలో దేశం తిరోగమనం వైపు పయనిస్తోందని, రాజ్యాంగ మూల సూత్రాలను తుంగలో తొక్కి మోదీ ప్రభుత్వం అంబానీ, అదానీలకు దేశ సంపదను దోచి పెడుతోందని విమర్శించారు. ప్రజలందరికీ సమాన అవకాశాలను, సమాన గౌరవాన్ని, మానవ హక్కులను ప్రసాదించిన భారత రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను రద్దుచేసి మళ్ళీ మనుస్మృతిని భారత రాజ్యాంగంగా తీసుకొచ్చి చాతుర్వర్ణ సిద్ధాంతాన్ని అమలు చేయాలని బీజేపీ కుటిల యత్నం చేస్తోందని అన్నారు. అధికారాన్ని పదిల పర్చుకోవడం కోసం కుల, మత హింసను ప్రేరేపించి, మతాన్ని, దేశాన్ని రాజకీయ లబ్ది కోసం బీజేపీ వాడుకుంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. విభజన హామీలను గాలికొదిలేసి, నిధుల కేటాయింపులో మొండిచేయి చూపి ఆంధ్రప్రదేశ్ ప్రజల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టిన బీజేపీని 2024 ఎన్నికల్లో పాతాలంలోకి తొక్కేయాల్సిన అవసరం ఉందని, ఆవైపుగా ప్రజల్ని చైతన్యవంతం చేయడానికే రాజ్యాంగ రక్షణ రణభేరి మహాసభను నిర్వహించడం జరుగుతోందని చెప్పారు. శనివారం మధ్యాహ్నం 2గంటల నుండి జరిగే ఈ సభకు వీసీకే పార్టీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ తిరుమావళవన్, ప్రజాయుద్ధనౌక గద్దర్, కర్ణాటక మాజీ స్పీకర్ రమేష్ కుమార్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు లతోపాటు పలు ప్రగతిశీల సంఘాలకు చెందిన నేతలు హాజరౌతున్నారని తెలిపారు. రాజ్యాంగ రక్షణను కోరుకొనే దేశప్రేమికులందరూ ఈసభకు స్వచ్ఛందంగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని శివప్రసాద్ కోరారు. ఈకార్యక్రమంలో వీసీకే పార్టీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి ముత్యాల మోహన్, రాష్ట్ర గిరిజన సమాఖ్య అధ్యక్షుడు కోనేటి దివాకర్, వీసీకే నాయకులు సొన్నికంటి రెడ్డెప్ప, పెద్దపాలెం రవిశంకర్, తలారి కృష్ణ, బురుజు జనార్ధన్, రాయల్ సూర్య, బురుజు రెడ్డిప్రసాద్, గెరివి మల్లేష్, హైదర్, సయ్యద్, యర్రంవారిపల్లి చిన్నా తదితరులు పాల్గొన్నారు.

సివిల్ సప్లై హమాలీలకు పెరిగిన కూలి రేట్లను ఇవ్వాలి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాష్ట్ర వ్యాపితంగా సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ పాయింట్లలో పనిచేస్తున్న హమాలీలకు పెరిగిన కూలి రేట్లను ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు విశ్వనాథ నాయక్ పేర్కొన్నారు. ఏఐటీయుసి కార్మికులతో కలిసి గురువారం అయన కలెక్టరేట్ లో జాయింట్ కలెక్టర్ తమిమ్ అన్సారీయా కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు విశ్వనాథ నాయక్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ ను నమ్ముకొని హమాలీలు పనిచేస్తున్నారని ప్రస్తుతం స్టేజ్ 1నుండి మండల స్టాక్ పాయింట్లకు బియ్యం వచ్చి మండల స్టాక్ పాయింట్ నుండి స్టేజ్ 2 ద్వారా డీలర్ల షాపులకు బియ్యం తోలడం జరిగేదన్నారు. ప్రస్తుతం అలాకాకుండా డైరెక్టుగా ఐపర్ గోడౌన్స్ నుండి డీలర్ షాపుకు బియ్యం సరఫరా చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం పూనుకున్నదన్నారు. ఇలాంటి చర్యల వల్ల హమాలీలకు పనిపోయి వారి కుటుంబాలు వీధిన పడతారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఐదువేల సివిల్ సప్లై హమాలి కుటుంబాలను ఆదుకోవాలని అయన కోరారు. పెరిగిన హమాలి కూలిరేట్లను తక్షణమే ఇవ్వాలని, పియఫ్ సమస్యలు పరిష్కరించాలని,పియఫ్ లేని వారికి పిఎఫ్ కట్ చేయాలని, పెండింగ్లో ఉన్న ఎరియర్స్ ఇవ్వాలని ఆయన వినతిపత్రంలో డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కార్మికులు కృష్ణయ్య, రాంప్రసాద్, వెంకటరమణ షఫీ, తదితరులు పాల్గొన్నారు.

కెఎస్ఆర్ఎం కళాశాల అధ్యాపకునికి పీహెచ్‌డీ ప్రదానం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగర శివారులోని కెఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగంలో సహాయ ఆచార్యులుగా పనిచేస్తున్న ఏ. చంద్ర ఓబుల్ రెడ్డికి జవహర్లాల్ నెహ్రూ టెక్నాలాజికల్ విశ్వవిద్యాలయం (అనంతపురం) వారు పీ హెచ్ డీ డిగ్రీని ప్రధానం చేశారని కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ వీఎస్ఎస్ మూర్తి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ లో జవహర్లాల్ నెహ్రూ టెక్నోలాజికల్ విశ్వవిద్యాలయం (అనంతపురం) లో సహా ఆచార్యులుగా పనిచేస్తున్న డాక్టర్ కె. మాధవి పర్యవేక్షణలో అప్లయింగ్ డీప్ లెర్నింగ్ టెక్నిక్స్ ఫర్ ఆన్సరింగ్ కాంప్లెక్స్ క్వశ్చన్స్ అనే అంశంపై పరిశోధన చేయడం వలన జేఎన్‌టీ విశ్వవిద్యాలయం పీహెచ్‌డీ పట్టాను ప్రధానం చేశారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పలు సెమినార్స్, వర్క్ షాప్స్, కాన్ఫరెన్స్, లలో పరిశోధన పత్రాలను సమర్పించారు. ఈ పి హెచ్ డీ డిగ్రీ పట్టాను పొందడం పట్ల కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని) ప్రధాన ఆచార్యులు డాక్టర్ వీఎస్ఎస్ మూర్తి, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ పి ప్రేమ్ కుమార్, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ వి.లోకేశ్వర్ రెడ్డి, వివిధ శాఖధిపతులు, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పీహెచ్‌డీ పొందిన వారిని అభినందించారు.

రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయండి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: దళితులపై కొనసాగుతున్న దాడులను నిరసిస్తూ, ఏప్రిల్ 8వ తేదీన రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి మండెం సుధీర్ కుమార్ తెలిపారు. రాయచోటిలోని స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా అందులో మరి ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దళితులు, గిరిజనులు, ముస్లిం మైనారిటీల పైన దాడులు అధికమయ్యాయని తెలిపారు. దళితులు ముస్లిం మైనార్టీలపైన దాడుల విషయంలో ఆంధ్రప్రదేశ్ నాలుగవ స్థానంలో ఉందని అన్నారు. దళితులు, ముస్లిం మైనార్టీల పైన నిరంతరాయంగా జరుగుతున్న దాడులను నిరసిస్తూ, ఏప్రిల్ 8న రాయచోటి పట్టణం లోని స్థానిక ఎన్జీవో హెూం లో జరుగుతున్న రౌండ్ టేబుల్ సమావేశానికి, అన్ని రాజకీయ పార్టీలు, దళిత ప్రజా సంఘాలు, విద్యార్థి యువజన సంఘాలు, ఉద్యోగులు ,మేధావులు, అభ్యుదయవాదులు హాజరై జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డి హెచ్ పి ఎస్ జిల్లా కోశాధికారి సుధాకర్, జిల్లా సమితి సభ్యులు పండరయ్య, నాయకులు బాబు, పెద్ద గంగులయ్య తదితరులు పాల్గొన్నారు.

వైద్య ఆరోగ్య రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన సీఎం జగన్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: వైద్య ఆరోగ్య రంగంలో విప్లవాత్మక మార్పులు సీఎం జగన్ తెచ్చారని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. గురువారం చిన్నమండెం మండలం లోనాడు నేడు కింద చిన్నమండెం పి హెచ్ సిలో రూ 39.30 లక్షలతో పూర్తయిన అభివృద్ధి పనులు, చాకిబండ పి హెచ్ సి లో రూ 56.89 లక్షలుతో పూర్తయిన మౌలిక వసతులు, అభివృద్ధి పనుల ప్రారంభంలో జెడ్ పి మాజీ వైస్ చైర్మన్ దేవనాథ రెడ్డి తో కలసి ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. చిన్నమండెం, టి చాకిబండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అందుతున్న వైద్య సేవాలుపై ఆయన ఆరా తీశారు.ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని విజయవంతం చేయాలని శ్రీకాంత్ రెడ్డి,దేవనాథ రెడ్డి లు కోరారు.

చేనేత సమస్యల పరిష్కారానికి కృషి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: చేనేత సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని జాతీయ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర యువజన ఉపాధ్యక్షుడు మోడల్ రమేష్ పేర్కొన్నారు. మండల పరిధిలోని పలు గ్రామాలలో పర్యటించి చేనేత కార్మికులతో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన వారి సమస్యలు తెలుసుకుని, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన అధ్యక్షుడు జిల్లా యువజన అధ్యక్షుడు శివ భాస్కర్ పాల్గొన్నారు.

ప్రపంచ ఆరోగ్య దినోత్సవం నిర్వహణ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగర శివారులోని స్థానిక కె ఎస్ ఆర్ ఎం ఇంజనీరింగ్ కళా శాలలో ని కళా శాల హెల్త్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని నేడు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ సాయి కిరణ్ న్యూరో సర్జన్, ఆర్య న్యూరో కేర్ కడప వారు ముఖ్య అతిథిగా విచ్చేసి వారు మాట్లాడుతూ "హెల్త్ ఫర్ ఆల్" అనే అంశం ప్రపంచ ఆరోగ్య సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశం అని, మానవుని దైనందిన జీవితకాలంలో అనారోగ్యానికి గల కారణం మనం తీసుకునే ఆహారపు అలవాట్లపైనే జీవిత ఆయుష్షు ముడిపడిందని ప్రతిరోజు శరీరానికి కావలసిన శారీరక శ్రమ,యోగా వంటి కాలకృత్యాలు అలవర్చు కోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, అనారోగ్యం బారిన పడినప్పుడు చేయవలసిన పద్ధతులు, జాగ్రత్తలు గురించి విపులంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ వి ఎస్ ఎస్ మూర్తి, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ పి. ప్రేమ్ కుమార్ ఈసీఈ విభాగాధిపతులు డాక్టర్ జి. హేమలత హ్యూమానిటీస్ అండ్ సైన్సెస్ విభాగాధిపతులు డాక్టర్ ఐ. శ్రీ వాణి ప్రోగ్రాం సమన్వయకర్త ఆనంద్ రావు అధ్యాపక , అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

రైతుల ఆనందం కోసమే ఎద్దుల బండలాగుడు పోటీలు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: పురాతన కాలం నుంచి పండగలు జాతర్ల సందర్భంగా ఎద్దుల బండలాగుడు పోటీలు నిర్వహించడం ద్వారా రైతుల్లో ఆనందం ప్రజల్లో ఐకమత్యం ఏర్పడుతుందని రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు రాయచోటి మండలం బట్ల చెరువు పంచాయితీ కాటిమాయకుంటలో శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి 29వ వార్షికోత్సవం సందర్భంగా హాజరై శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ప్రజల కోలాహలం మధ్య రసవత్తరంగా ఎద్దుల బండలాగుడు పోటీలు ప్రారంభించారు ఈ సందర్భంగా రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ పురాతన కాలము నుంచి గ్రామ సీమల్లో ఎద్దుల బండలాగుడు పోటీలు నిర్వహించడం ప్రజలందరూ తిలకించడం ఈ పోటీలకు కొన్నిచోట్ల రైతులు చందాలు ఇవ్వడం జరుగుతుందన్నారు ఇలాంటి కార్యక్రమాలను కనుమరుగు కాకుండా బొట్లచెరువు పంచాయతీ కాటిమాయకుంట ప్రజలు ఐకమత్యంగా నిర్వహించడం హర్షించదగ్గ విషయం అన్నారు ఇలాంటి కార్యక్రమాల ద్వారా ప్రజల్లో ఈర్ష ద్వేషాలు లేకుండా ఐకమత్యంగా ఉంటారని రాంప్రసాద్ రెడ్డి అభిప్రాయపడ్డారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యుడు కొండ భాస్కర్ రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటరామిరెడ్డి, కిరణ్, బాలు కొండారెడ్డి మరియు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భారీగా పాల్గొన్నారు.

వై నాట్ 175 ఇది ఒక మైండ్ గేమ్

టిడిపి సిటీ ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : జగన్మోహన్ రెడ్డి మీరు ఏ వర్గం ప్రజలకు ఏం చేశారని వై నాట్ 175 అంటున్నారు.. ఎస్సిలకు 17 పథకాలు ఎస్సి సబ్ ప్లాన్ ఎత్తే వేసి ఎస్సీలపై దాడులు చేసినందు కా బీసీలకు స్థానిక సంస్థల రిజర్వేషన్ తగ్గించినందుకా ? బిసి కార్పొరేషన్ ఎత్తేవేసినందుకా? వారిపై దాడులు చేసినందుకా ఎస్టీలకు ఎస్టీ కార్పొరేషన్ ఎత్తివేసి వారికి పదవులు ఇచ్చి రిమోట్ మీ చేతిలో పెట్టుకున్నందుకా? వారిని మోసం చేసి బీసీల ను ఎక్కువ శాతం ఉన్న బోయను ఎస్టిలో చేరుస్తామని అసెంబ్లీలో తీర్మానం చేసినందుకా? కాపులకు కాపు కార్పొరేషన్ ఎత్తివేసినందుకా అగ్రకులాల్లో పేదలకు అన్యాయం చేయలేదానా మైనార్టీలకు మైనార్టీ కార్పొరేషన్ ఎత్తేసి వారికి వచ్చే పథకాలను ఎత్తి వేసినందుకా? వారిపై దాడులు చేసినందుకా? ఎక్కడో తెలంగాణలో మీ సామాజిక వర్గము అమ్మాయికి అన్యాయం జరుగితే మన రాష్ట్రంలో మహిళా రక్షణ కోసం పోలీసులతో హడావుడి చేయించి చట్టం లేని దిశా చట్టం తెస్తామని అబద్ధాలు చెప్పి అన్యాయం చేసినందుకా ? యువతకు జీవన ఉపాధి కోసం కొత్త ఇండస్ట్రీ తేలేక ఉన్న ఇండస్ట్రీస్ తరిమినందుకా నిరుద్యోగ యువతకు సంవత్సరానికి ఒకసారి జాబ్ క్యాలెండర్ అని అబద్ధాలు చెప్పినందుకా అవ్వ తాతలకు 3000 పింఛన్ అని అబద్ధాలు చెప్పినందుకా? గృహిణులకు మద్య నిషేధం అని అబద్ధాలు చెప్పి వారి ఓట్లు దండుకుని వారికి అబద్ధాలు చెప్పినందుకా? అని టిడిపి సిటీ ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య ప్రశ్నించారు. గురువారం ఆయన మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తామని ఆత్మహత్యలు తగ్గిస్తామని అబద్ధాలు చెప్పినందు కా కార్మికులను అడుక్కునే వారిని చేసి వారికి పని కల్పించకుండా ఇసుకను బంగారు లాగా చేసినందుకా పోలవరం పనులు మిగులు ఉన్న 28% 2018 కే కంప్లీట్ చేస్తామని రైతులకు అబద్ధాలు చెప్పినందుకా? అని ప్రశ్నించారు. విభజన హామీలు కేంద్రం మెడలు వంచి తీసుకొస్తానని ప్రజలకు అబద్ధాలు చెప్పి నీ కేసుల కోసం మోడీ కాళ్లు పట్టుకునేందుకా మేధావులు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే తప్పుడు కేసులు పెడుతున్నందుకా కాంట్రాక్టర్లు రివర్స్ టెండర్ అని వారిని మభ్యపెట్టి వారికి బిల్లు ఇయ్యనందుకా ప్రభుత్వ ఉద్యోగస్తులు మీద ఒత్తిడి తెచ్చి అది తప్పైనా నీకు నచ్చినట్టు చేయించుకొని వారిని కోర్టు మెట్లు ఎక్కిచ్చినందుకా సంక్షేమమని అట్టడుగు ప్రజలను అభివృద్ధి కాకుండా పథకాలు అని చెప్పి నీ మాయలో పడేసినందుకా విలీనం అని చెప్పే ఎలిమెంటరీ స్కూళ్లను హైస్కూలలో కలిపి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వాళ్ల పిల్లలకు చదువును దూరం చేసినందుకా? అని ప్రశ్నించారు. ఈ వర్గం వారికి మీరు అభివృద్ధి చేశారని ఒక శ్వేత పత్రం విడుదల చేయగలరా ఏ విధంగా చూసినా అందరికీ అన్యాయం తప్ప న్యాయం జరగలేదు. మరి మీరు ఏ విధంగా 175 అంటున్నారు. ఈరోజు మరి కొత్తగా మైండ్ గేమ్ లో భాగంగా జగన్ అన్నయ్య మీ భరోసా అనే ఒక మైండ్ గేమ్ ఆడుతూ ప్రజలను మభ్య పెట్టాలని అది నీ రెడ్డి సామాజిక వర్గం కొంతమందికి తప్ప మీ భరోసా ప్రజలకు ఏమి లేదు జగన్మోహన్ రెడ్డి ఆ రోజు వేరు ఈ రోజు వేరు గుర్తుపెట్టుకోండి ప్రజలకు అబద్ధాలు చెప్పి మాయమాటలు చెప్పి డబ్బు ఆశ చూయించి మళ్లీ నాకే ఓట్లు వేస్తారూ మళ్ళీ ఓట్లు దండుకోవచ్చు లే అని మీరు అంటున్నారు ఉదాహరణకు రెండు మొన్న గ్రాడ్యుయేట్ ఎలక్షన్స్ చూశారు ఎంతోమంది మీ ఎమ్మెల్యేలకు మొన్నటి వరకు అపాయింట్మెంట్ ఇవ్వలేదు లాస్ట్ వర్క్ షాప్‌లో ఏ ఒక్క ఎమ్మెల్యేను నేను వదులుకోను అన్నారు కదా అంతే మరి ఒకసారి టైం అట్లా వస్తుంది అది కరెక్ట్ కాదు తప్పు అనేది ఎప్పుడో ఒకసారి బయటపడుతుంది ఆరోజు ఈరోజు లాగానే ఉంటుంది గుర్తుపెట్టుకోండి. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జ్‌లు జయ శేఖర్, జనార్దన్ రెడ్డి, రాఘవ, శ్రీనివాసులు, బీసీ సెల్ ఉప అధ్యక్షుడు నాదెళ్ల దస్తగిరి పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహావిష్కరణకు వర్గాల పోటీ

మహాత్మాగాంధీ విగ్రహం ముఖ్యమేనంటున్న మండల ప్రజలు

విశాలాంధ్ర-నందలూరు : మండలంలోని బస్టాండు కూడలి నందు ఈ నెల 14వ తేదిన రాజ్యాంగశిల్పి డాక్టరు బి.ఆర్. అంబేద్కర్ జయంతి రోజున విగ్రహావిష్కరణ కార్యక్రమా నికి సన్నాహాలు జరుగుతున్నాయి. అయితే విగ్రహావిష్కరణ ఇద్దరు వర్గాల పేరుతో మేమంటే మేము తయారు చేస్తున్నామంటూ పోటాపోటీగా వంతులు వేసుకోవడం పట్ల మండల ప్రజలు ఆశ్చర్యకితు లవుతున్నారు. ఒక వర్గం రాజంపేట మేడా మల్లిఖార్జున రెడ్డి, నందలూరు ఎంపిపి మేడా విజయ భాస్కర రెడ్డిల సహకారంతో విగ్రహావిష్కరణను జరుపుతు న్నామంటూ, తాము ఎవరి దగ్గర విగ్రహావిష్కరణకు చందాలు వసూలు చేయలేదంటూ చెప్పగా, మరొక వర్గం వారు దాతల నుండి దాదాపు లక్షల రూపాయల చందాలు వసూలు చేసి విగ్రహావిష్కరణ మేమే చేస్తున్నామంటూ విగ్రహం ఏర్పాట్ల దగ్గర ఫోటోలు తీసుకొని సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టిస్తున్నారు. ఇదిలా వుండగా విగ్రహావిష్కరణ ఏర్పాట్లు ఎవరు చేస్తున్నారో తెలియక మండల ప్రజలు, దాతలు తికమకపడుతున్నారు. గతంలో పంచాయితీ అభివృద్ధి కోసం రోడ్డు విస్తరణ చేసి, సిటి మాదిరి బట్టర్ ఫ్లై వీధి దీపాలు ఏర్పాటు చేస్తామంటూ చెప్పిన నాయకులు ఇప్పటి వరకు దానిపై దృష్టి పెట్టకపోవడమే కాకుండా, కట్టిన కట్టడాలను కూల్చేస్తూ విగ్రహావిష్కరణలు చేస్తూ అభివృద్ధికి గండి కొడుతున్నారని మండల ప్రజలు వాపోతున్నారు. గత కొన్ని సంవత్సరాలు ముందు విగ్రహాల ఏర్పాటు కోసం సమర యోధుల విగ్రహాలు తీసుకువచ్చారు. కాని వర్గాల పోరుతో ఇప్పటి వరకు ఆ విగ్రహాలు ఆవిష్కరణకు నోచుకోక మూలన పడి కనుమరుగైపోతున్నాయి. ప్రస్తుతం ఏర్పాటు చేస్తున్న విగ్రహ ఏర్పాటుతో పాటు ఆ విగ్రహాలను కూడా పంచాయితీలో ఏర్పాటు చేస్తామని సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టిస్తున్నారు. బస్టాండు కూడలిలో దేశ జాతిపిత అయిన మహాత్మాగాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ముఖ్యమేనని మరికొందరు సోషల్‌మీడియాలో వారి అభిప్రాయాన్ని వెల్లబుచ్చుతున్నారు. మండల ప్రజల ఉద్దేశ్యాలు తెలుసుకోకుండా ఎవరికివారు ఇష్టానుసారంగా విగ్రహాలు ఏర్పాటు చేసుకోవడం, దాతల సహకారంతో చందాలు వసూలు చేయడం ఇవన్నీ మండలంలో హాట్ టాపిక్‌గా మారాయి. ఏదిఏమైనప్పటికీ మండల ప్రజలు ఉద్దేశాలను దృష్టిలో వుంచుకొని పాలన చేయడం వల్ల భవిష్యత్తులో మండలాన్ని అభివృద్ధి చేసేందుకు మరెన్ని అవకాశాలు లభిస్తాయని మండల ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

సామాజిక సేవకులకు ఘన సన్మానం

విశాలాంధ్ర-కాశినాయన : బీజేపీ కార్యాలయం నందు 43వ పార్టి ఆవిర్భావం సందర్భంగా బిజెపి కార్యాలయంలో అసెంబ్లి కన్వీనర్ మంచాల బ్రహ్మేశ్వర ప్రసాద్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ జెండా ఘనంగా ఆవిష్కరించారు.అనంతరం సామాజిక సేవా కార్యక్రమాల్లో పనిచేస్తున్న సామాజిక సేవకులను గుర్తించి వారిని ఘనంగా సన్మానించారు.ఎం రామ్ భూపాల్ రెడ్డి విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ,ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు, చిన్ని ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వ్యవస్థాపకులు మాగులూరి శ్రీకాంత్ ని ఘనంగా సన్మానించడం జరిగినది. సమావేశంలో మాట్లాడిన పార్టీ నాయకులు సమాజ సేవలో ముందుకు వెళ్ళుటకు ప్రతి కార్యకర్త నడుం బిగించాలని తెలియజేశారు. భారతీయ జనతా పార్టీ 43 సంవత్సరాల్లో ప్రపంచానికి ప్రస్తుతం ఉన్న ధీరుడు ధైర్యవంతుడు భరతమాత ముద్దుబిడ్డ అయిన భారత ప్రధాని నరేంద్ర మోడీ గారు ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారన్నారు. గత పార్టీలు,ప్రభుత్వాల ముందు ఎన్నో సమస్యలను ఎదుర్కొని భారతీయ జనతా పార్టీని భారత దేశంలో ప్రభుత్వం రావడానికి కార్యకర్తలు చేసిన కృషి ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ బి జె పి అధ్యక్షులు బి రామాంజనేయులు, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిమల్ల పుల్లయ్య,ఓబిసి మోర్చా నాయకులు గుమ్మా రాముడు, పట్టణ ప్రధాన కార్యదర్శి భగవాన్ శ్రీనివాస్, గరీబ్ కళ్యాణ్ యోజన నియోజకవర్గం ఇన్చార్జి కె.చంద్రమోహన్, పాల్గొన్నారు.